www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 13 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 256 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## కందుల కొనుగోళ్ల పరిమితి పెంపు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12:
జిల్లాలో ప్రస్తుతం ఉన్న కందుల కొనుగోళ్ల పరిమితిని పెంచాలనే వినతి మేరకు రాష్ట్ర ప్రభుత్వం , 2 లో..



## 15 న జరిగే సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొనాలని సీఎం కు ఆహ్వానం

- మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సీఎం ను కలిసిన గిరిజన సంఘాల ప్రతినిధులు
- కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, పొన్నం లతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు, ఎంఎల్ సి మహేష్ కుమార్ గౌడ్ లు 2 లో..

## స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
- రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
- అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన

హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు): తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. 2 లో..



## 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

- సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా రెండు, మూడు రోజుల్లో నియామకం
- నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్న సర్కారు

హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు):
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం 2 లో..





## పంచాయతీరాజ్ ఎన్నికలలో చట్ట ప్రకారం రిజర్వేషన్స్ పెంచాలి

- ఇందుకోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:
పంచాయతీరాజ్ ఎన్నికల్లో పార్టీ పరంగా 42 శాతం కాదు, చట్ట ప్రకారం పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర 2 లో..

## శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

- సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం
- 6నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి
- 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
- చట్టబద్ధత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
- మీడియాకు వివరించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు):
తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు 2 లో..





## ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో పూజ నిర్వహించిన ఎంపీ ఈటల ఇతర బీజేపీ నేతలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12:
ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో గంగా పూజ నిర్వహించి గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమలో బీజేపీ నేతలతో కలిసి పుణ్య స్నానము ను ఆచరించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ .ట్రాఫిక్ జామ్ వల్ల కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలతో కలిసిఈటల రాజేందర్ 10 కిలోమీటర్లు మేర నడుచుకుంటూ వెళ్లి స్నానం ఆచరించి మళ్లీ పది కిలోమీటర్లు నడుచుకుంటూ రావాల్సివచ్చిందని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు, తనతో పాటు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ,బీజేపీ నేతలు వేణుగోపాల్ రెడ్డి ,మురళి యాదవ్ ,గిరివర్ధన్ రెడ్డి ,పెరిక సురేష్ తదితరులు పాల్గొన్నారని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు,

## సమగ్ర కులగన సర్వేను మరోసారి చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో చట్టం చేయాలని నిర్ణయించడం శుభ పరిణామం
- నేడు హైదరాబాద్ లో ప్రభుత్వ నిర్ణయం పై మరొక సారి బీసీ మేధావులతో సమావేశం అవుతాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సమగ్ర కులగనన సర్వేలో ఇప్పటివరకు పాల్గొనటువంటి ప్రజలకు మరొకసారి కులగణలో పాల్గొనడానికి అవకాశం కల్పించాడానికి ఈనెల 16 నుండి 28 తేదీ వరకు 12 రోజులు అవకాశం 2 లో..



## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమది ఒంటరి పోరాటమే

- బెంగాల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధిస్తాం
- సిఎం మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు



కోల్‌కతా,నవంబర్12( వెలుతురు):
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ ఒంటరి పోరాటంచేస్తుందని ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 2026 ఏప్రిల్–మే నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక 2 లో..



## కుల గణనే ఓ బోగస్ సర్వే

- తెలంగాణలో 4.3 కోట్లకుపైగా జనాభా ఉంది
- 3.95 కోట్ల మందికి ఆధార్ కార్డులున్నయ్
- 3.35 కోట్ల మంది ఓటర్లున్నారు
- 1 నుండి 12 చదువుకుంటున్న విద్యార్థుల సంఖయ 60 లక్షలపైనే...
- స్కూలుకు వెళ్లని వారు, చిన్నారులు కలిపితే మరో 30 లక్షలపైనే....
- కుల గణనలో లేని 60 లక్షల మందికిపైగా ప్రజలు ఏమైనట్లు?
- స్థానిక ఎన్నికలను తప్పించుకునేందుకే డ్రామాలాడుతున్నారు
- ఇకనైనా చేసిన తప్పిదాలను సరిదిద్దుకోవాలి
- మళ్లీ ఇంటింటికీ రీసర్వే చేపట్టాల్సిందే
- గ్రామ సభల ఆమోదం పొందాల్సిందే
- బీసీల్లో ముస్లింలను చేరిస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదు
- బీసీ సామాజిక ఓటర్ల సంఖ్యను తగ్గించి చూపడం వెనుక కుట్ర
- కులగణన పట్ల కాంగ్రెస్ నేతల్లోనే విబేధాలున్నాయి
- తక్షణమే చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:
కులగణన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదని, వారి కోసం మళ్లీ రీ సర్వే చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## కందుల కొనుగోళ్ల పరిమితి పెంపు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, ప్రస్తుతం ఉన్న 3.35 క్వింటాళ్ల పరిమితిని ఎనిమిది క్వింటాలకు పెంచుతూ రెండు మూడు రోజుల్లో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేస్తుందని పాయల్ శంకర్ తెలిపారు, రైతులు తమ పంట ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు ,జొన్నల విషయంలోనూ మంత్రితో చర్చించామని ఎకరానికి 20 కింటలకు పైగా దిగుబడి వచ్చే అవకాశం ఉన్నందున పరిమితిని పెంపు చేస్తూ ముందే ఉత్తర్వులు ఇవ్వాలని ఆయనను కోరినట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్లడించారు, రైతులు తక్కువ ధరతో దూర ప్రాంతాలకు వెళ్లి పంటలను అమ్ముకోవాల్సిన అవసరం లేదని స్థానిక మార్కెట్లోనే మద్దతు ధరతో విక్రయించుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.

## 15 న జరిగే సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొనాలని సీఎం కు ఆహ్వానం

(రాపర్తి భాస్కర్ గౌడ్ )

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12:**

బంజారాల ఆరాధ్యదైవం మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15 న నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వానించారు. మంత్రి ధనసరి సీతక్క ఆధ్వర్యంలో గిరిజన సంఘాల ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధ వారం కలిసి ఆహ్వానం అందించగా, ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ ,పొంగులేటి శ్రీనివాస రెడ్డి , టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా పని చేస్తామంటూ ధ్రువీకరించాలని విద్యాశాఖ కోరింది. ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలిపారు. అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.

## పంచాయతీరాజ్ ఎన్నికలలో చట్ట ప్రకారం రిజర్వేషన్స్ పెంచాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నీల వెంకటేష్ అధ్యక్షతన 14 బిసి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఎన్నికలలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం కోటా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో పార్టీ పరంగా 42 శాతం ఇస్తే బీసీలకు న్యాయం జరగదని అన్నారు. ఇతర పార్టీల వారు కూడా అంగీకరిస్తే అప్పుడు న్యాయం జరుగుతుందన్నారు. లేకపోతే అగ్రకులాలకు ఇస్తే డబ్బుతో పోటీ పడలేరని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతంకు పెంచుతూ బిల్లు పెట్టి చట్టం చేయాలన్నారు. అప్పుడు అన్ని పార్టీలు కూడా బిసిలకు ఇస్తాయని, తద్వారా తప్పని సరిగ్గా బీసీలు గెలుస్తారన్నారు. ఈ సమావేశంలో బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా: బత్తిని కీర్తి లతా గౌడ్, వేముల రామకృష్ణ, గొరిగె మల్లేష్ యాదవ్, మోదీ రాందేవ్, .. ఉదయ్,శివకుమార్, రవి యాదవ్, శివ, బాలస్వామి జయంతి, నందగోపాల్. తదితరులు పాల్గొన్నారు.


## శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

## కులగణన సర్వే తప్పని ఒప్పుకున్నట్లే

- **మరోమారు సర్వేకు ఆదేశాలపై కెటిఆర్ వ్యాఖ్య**

**హైదరాబాద్, ఫిబ్రవరి12 ( వెలుతురు ):**



కులగణన సర్వే తప్పుల తడక అని తేలిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. మరోమారు సర్వేలో అయినా ఖచ్చితంగా నిర్వహించాలని అన్నారు. సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల కేటీఆర్ స్పందించారు. కులగణన సర్వే తప్పుల తడకని ప్రభుత్వం ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అసంపూర్తి లెక్కలతో అసెంబ్లీలో తీర్మానం తప్పేనని అంగీకరించాలని, మనో వేదనకు గురిచేసినందుకు బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండోసారి అయినా సర్వే సమగ్రంగా చేయాలని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర పరిధిలోకి నెడితే అంగీకరించే ప్రసక్తే లేదని కేటీఆర్ అన్నారు.

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి..)

ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

## సమగ్ర కులగన సర్వేను మరోసారి చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి..)

కల్పిస్తామని, అదేవిధంగా స్థానిక సంస్థల్లో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో చట్టం చేయాలని ఈరోజు సీఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తాము స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు కులగానణ సర్వేలో పాల్గొనడానికి మరొకసారి అవకాశం కల్పించాలని, కులగన్న రిపోర్ట్ ను, పునః సమీక్షించాలని, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాడానికి రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేయాలని, బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే ప్రధాన డిమాండ్ లతో బీసీలు గత 15 రోజులుగా చేస్తున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రోజున హైదరాబాదులో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో బీసీలకు సానుకూల నిర్ణయం తీసుకోవడం చాల శుభ పరిణామం అన్నారు సమగ్ర కులగనణ రిపోర్టు, డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు వల్ల బీసీలకు అన్యాయం జరిగిందన్న వాస్తవాన్ని గుర్తించి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో భాగంగా బీసీల పెట్టిన డిమాండ్ల పై సానుకూలంగా స్పందించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నమనారు గత తొమ్మిదో తేదీన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిగిన చర్చల్లో ఇదే విషయాన్ని ప్రభుత్వానికి తామూ తెలియజేశామని ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పిన విధంగానే బుధవారం రోజున జరిగిన సమావేశంలో ప్రభుత్వం ఒక మెట్టు దిగివచ్చి నిర్ణయం ప్రకటించడం హర్షనీయమని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏ ఏ విషయాల పట్ల నిర్ణయం తీసుకున్నదో, ప్రభుత్వం వైపు నుండి సంపూర్ణ సమాచారం తెలిసిన తర్వాత ఇంకా కొన్ని సూచనలు, సవరణలు తీసుకురావలసినటువంటి అవసరాల పై రేపు హైదరాబాదులో బీసీ సంఘాలు, బీసీ మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

# కుల గణనే ఓ బోగస్ సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకటించడం దుర్మార్గం. ఎందుకంటే కుల గణన సర్వే అంతా తప్పుల తడక. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం... తెలంగాణలో 3 కోట్ల 35 లక్షలకుపైగా ఓటర్లున్నారు. అట్లాగే ఓటు హక్కు లేని వారి విషయానికొస్తే.... ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల సంఖ్య 60 లక్షలుగా నమోదైంది. వీరుగాక పాఠశాలకు వెళ్లని వారు, 0 నుండి 5 ఏళ్ల లోపు పిల్లలు మరో 30 లక్షలకుపైగా ఉంది. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు దాటుతుంది. తెలంగాణలో ఆధార్ కార్డులున్న వారి సంఖ్య 3 కోట్ల 95 లక్షలు. కానీ కుల గణన సర్వేలో తెలంగాణ జనాభా 3 కోట్ల 70 లక్షలుగా కుదించడం పెద్ద బూటకం. ఇది ఉత్తుత్తి సర్వే మాత్రమే. బీసీ సామాజికవర్గంలోని వివిధ కులాలకు చెందిన జనాభాను కుల గణన పేరుతో ఉద్దేశపూర్వకంగానే తగ్గించే కుట్ర చేసినట్లు స్పష్టంగా కన్పిస్తోంది. కుల గణన సర్వే పేరుతో ప్రచారం చేసుకోవడం, స్థానిక సంస్థలను ఎదుర్కొనే దమ్ము లేక మళ్లీ 3.1 శాతం కుటుంబాలకు రీ సర్వే చేయాలనే సాకుతో మళ్లీ హైడ్రామా చేయడం సిగ్గు చేటు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను, అవినీతి, అక్రమాలను, ప్రచార యావను ప్రజలంతా గమనిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన విషయంలో చిత్తశుద్దితో వ్యవహరించాలి. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ వెళ్లి 'కుల గణన' పేరుతో రీ సర్వే చేయాలి. ఆధార్ కార్డులను లింక్ చేసి ఇంటింటికీ వెళ్లి రీ సర్వే నిర్వహించాలి. దీంతోపాటు సర్వే పూర్తయిన వెంటనే గ్రామ పంచాయతీల్లో, వార్డుల్లో ముసాయిదా జాబితాను ప్రదర్శించి అభ్యంతరాలను స్వీకరించాలి. గ్రామ సభలు, వార్డు సభల ఆమోదంతో తుది జాబితాను ప్రకటించాలి. ఆ జాబితా మొత్తాన్ని పబ్లిక్ డొమైన్ లో ఉంచాలి. అప్పుడు మాత్రమే శాస్త్రీయ పద్దతిలో కుల గణన జరిగినట్లుగా భావిస్తాం. అట్లాకాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రచారం కోసం తూతూ మంత్రంగా సర్వే చేయడంవల్ల ఏ మాత్రం ఉపయోగం ఉండదు. ఇకనైనా చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చినా, బీసీ సామాజిక కులాల జనాభాను తగ్గించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని భారతీయ జనతా పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం. కుల గణన విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల మధ్యే ఏకాభిప్రాయం కొరవడింది. అట్లాగే బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని సొంత పార్టీ వాళ్లే తప్పు పడుతుంటే చేసిన తప్పును సరిదిద్దుకోకుండా కేంద్రంపై నిందలు మోపి తప్పించుకోవాలకోవడం సిగ్గు చేటు.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమది ఒంటరి పోరాటమే

(మొదటి పేజీ తరువాయి..)

జాగో బంగ్లా ఈ విషయం వెల్లడించింది. తమకు ఎవరి మద్దతు అవసరం లేదని కూడా స్పష్టంచేసింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా టీఎంసీ ఒక్కటే మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలిచి బెంగాల్‌లో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మమత ధీమా ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి భాజపా గెలవడంతో అందరికీ భయం పట్టుకున్నందునే తృణమూల్ ఇలాంటి అనవసర వ్యాఖ్యలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. మరోవైపు ఢిల్లీలో ఉచితాలు పంచినా ఆప్ ఓడిపోయినట్లే బెంగాల్‌లో కూడా టీఎంసీ పరాజయం పాలవుతుందని రాష్ట్ర భాజపా నాయకులు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ వెన్నుపోటు వల్లే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓడిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిలో కొనసాగే హక్కు కాంగ్రెస్‌కు లేదని టీఎంసీ లోక్ సభ సభ్యుడు కీర్తి ఆజాద్ ఢిల్లీలో విమర్శించారు. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవ అయినా అది మిత్రపక్షాలను వెన్నుపోటు పొడుస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. భాజపా ఇతర పార్టీలతో కలసి రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ గ్రహించడం లేదన్నారు. కాంగ్రెస్‌కు దురహంకారం ఎక్కువని, ఇండియా కూటమికి మమతా బెనర్జీయే నాయకత్వం వహించాలని ఆజాద్ పేర్కొన్నారు. మరోవైపు ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను ఓడించడానికి ఏర్పడిందని, రాష్ట్రాల్లో కూటమి కట్టే విషయమై విడిగా చర్చిస్తామని కాంగ్రెస్ నాయకుడు ఉజ్వల్ రమణ్ సింగ్ వివరించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించడం వల్లనే విడిగా పోటీచేశామని కాంగ్రెస్ తెలిపింది.

# వరంగల్ వచ్చే ధైర్యం చేయని రాహుల్

- **ప్రజలు నిలదీస్తారనే భాయంతో పారిపోయారు**
- **బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు ):**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ వచ్చే ధైర్యం లేక పారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో జాగృతి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలపై నిలదీస్తారనే భయంతో రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఆరోపించారు. వరంగల్ లో రాహుల్ గాంధీ ఛ్చిన రైతు డిక్లరేషన్ అమలే కాలేదని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మకం లేక ఎన్నికలప్పుడు ఢిల్లీ నుంచి నాయకులను తీసుకొచ్చారని విమర్శించారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ వచ్చి చిలుక పలుకులు పలికారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖం కాదు.




సోనియా, ప్రియాంక, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా మహిళలకు 2500 ఇవ్వడం లేదు . రేవంత్ రెడ్డి మహిళలకు రూ .35 వేల చొప్పున బాకీ పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్ రేటు 20 శాతం పెరిగిందని అన్నారు. ఆడపిల్ల కాలేజీకి వెళ్తే ఇంటికొచ్చే వరకు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని, శివారు ప్రాంతాల్లోని ఇళ్లలో దొంగలు చెలరేగుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క మతకల్లోలం జరగలేదని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకా ఎక్కడో ఒక చోట తరుచూ మతకల్లోలాలు జరుగుతున్నాయి,రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీటీవీల్లో 70 శాతం పనిచేయడం లేదని ఆరోపించారు. భద్రత కోసం కూడా మహిళలు పోరాటం చేయాల్సిరావడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ పై అక్కసుతో కేసీఆర్ కిట్ లను నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తుందని కవిత దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ ఆస్పత్రులపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి బస్సుల సంఖ్యను తగ్గించారని, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేసులు

- **బిజెపి ప్రభుత్వంపై విహెచ్ మండిపాటు**

**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు ):**

అధికార దుర్వినియోగంతో పాటు, రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ప్రతిపక్ష నేతలపై కేసులు బనాయిస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వీ. హనుమంతరావు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికార పార్టీకి చెందిన నేతలపై చేసిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వీహెచ్ మాట్లాడుతూ, 2022 డిసెంబర్ 16న రాహుల్ గాంధీపై దేశ రక్షణకు సంబంధించిన అనుచిత వ్యాఖ్యల కేసు నమోదు చేసి, మార్చి 24న లక్నో కోర్టుకు హాజరుకావాలని సమన్లు పంపారని గుర్తుచేశారు. అదే సమయంలో, తాను స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని అవమానించారని, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ స్వాతంత్ర్యాన్ని అవమానించారని ఫిర్యాదు చేసినా, వారిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చట్టం అందరికీ సమానమేనని చెప్పుకుంటారు. కానీ రాహుల్ గాంధీకి ఒక న్యాయం, అమిత్ షా, మోహన్ భగవత్‌లకు మరో న్యాయమా?' అంటూ



ప్రశ్నించారు. అదే విధంగా, మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా, ఫిబ్రవరి 14న ప్రజలు, పార్టీ శ్రేణులు ఆయన సమాధి వద్దకు రావాలని వీహెచ్ పిలుపునిచ్చారు. గతంలో సీఎం జగన్ కర్నూలులో సంజీవయ్య స్మృతివనం నిర్మిస్తామని ప్రకటించి, 2 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించలేదని విమర్శించారు. అంబేద్కర్ తర్వాత ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు సంజీవయ్య అని కొనియాడిన వీహెచ్, ఆయనకు మరింత గుర్తింపు కల్పించేందుకు కర్నూల్ జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని కోరారు.

# సచివాలయంలో పెచ్చులూడి కారు ధ్వంసం



హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు ):
సచివాలయంలోని ఐదో ఫ్లోర్ సౌత్ భాగంలోని పట్టీ కూలింది. దీంతో రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ వాహనం దెబ్బతింది. ఈ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడడం తో పెను ప్రమాదం తప్పింది. పట్టీ మొత్తం కూలే అవకాశం ఉండడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే సచివాలయంలో అక్కడక్కడ వాటర్ లీకేజీ అవుతుండడంతో గోడలు పెచ్చులూడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కొన్నిచోట్ల మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం సచివాలయ నిర్మాణానికి రూ.1200 కోట్ల ఖర్చు కాగా, ఈ నిర్మాణం నాసిరకం అంటూ అప్పట్లో కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సచివాలయం ప్రారంభం రోజే అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం సచివాలయ నిర్మాణంపై విమర్శలు చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ డిఎస్పీ

- ఎమ్మెల్సీ అభ్యర్థిగా తప్పకునే చాన్స్

హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు ):
మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధర్ ఇంకా నామినేషన్ ఉప సంహరించుకోలేదు. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సచివాలయానికి వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# జెఈఈ లో బిసి గురుకుల విద్యార్థుల హవా

- 97.43 పర్సెంటైల్ సాధించిన ఎం నవదీప్,
- 92.08 పర్సెంటైల్ సాధించిన ఎం. జాహ్నవి, 91 పర్సంటెల్ సాధించిన స్వాతి, శ్రీకాంత్, ఆకాష్ లు
- అర్హత సాధించిన 27మంది అబ్బాయిలు, 26మంది అమ్మాయిలు
- అభినందించిన మంత్రి పొన్నం, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)




వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12: ఐఐటి, ఎన్ ఐటి లో ప్రవేశం కోసం 2024 -25 సంవత్సరంలో నిర్వహించిన జెఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్ష లో రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత సాధించారు. 97.43 పర్సెంటైల్ సాధించిన ఎం నవదీప్, 92.08 పర్సెంటైల్ సాధించిన ఎం. జాహ్నవి, 91 పర్సంటెల్ సాధించిన స్వాతి, శ్రీకాంత్, ఆకాష్ , 90.46 పర్సెంటైల్ సాయి ప్రసన్న సాధించగా మొత్తం 53మంది విధ్యార్థులు అర్హత సాధించారు. బీసీ గురుకుల పాఠశాలలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుఎంపిక చేసి కాలేజీ ఫర్ ఎక్సలెన్సీ (COE) లో ప్రత్యేకంగా పోటీ పరీక్షల కోసం కోచింగ్ ఇస్తున్నారు. 2024-25 సంవత్సరంలో 27మంది అబ్బాయిలు, 26 మంది అమ్మాయిలు అర్హత సాధించారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , సెక్రెటరీ శ్రీధర్ , కమిషనర్ బాల మాయ దేవి , మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు (ఐఎఫ్ఎస్ ), జాయింట్ సెక్రెటరీ తిరుపతి ర్యాంక్ లను సాధించిన విద్యార్థులను అభినందించారు.



# మార్చి మొదటి వారంలో క్యాబినెట్ సమావేశం

- మొత్తం లెక్కలతో సహా క్యాబినెట్ లో చర్చిస్తాం
- మార్చ్ మొదటి వారంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తాం
- అసెంబ్లీలో ఆమోదం పొందాక కేంద్రానికి పంపుతాం

(రాపర్తి భాస్కర్ గౌడ్)


వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12: ఓబీసీ 42 శాతం రిజర్వేషన్ కోసం క్యాబినెట్ లో తీర్మానం.అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి చట్టబద్ధత కల్పిస్తాం.అవసరం అయితే కేంద్రం పై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్ లో కూడా పోరాడతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు,పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతామన్నారు, ఈ సమాజంలో 56 శాతానికి పైగా ఉన్న ఓబీసీ ల సమస్య మాకు ప్రధానమని భట్టి విక్రమార్క చెప్పారు, 42% బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకువస్తామని చెప్పారు,బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రిని కలుస్తాం.కలిసి వచ్చే పార్టీలతో ఢిల్లీకి వెళ్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు,ఓబీసీల లక్ష్య సాధనలో మాకు చేయూతనిస్తున్న శక్తులకు,వ్యక్తులకు ధన్యవాదాలు తెలిపారు,సామాజికఉద్యమకారులు, మేధావులు ఈ వర్గాల సంక్షేమం కాంక్షించే బుద్ధి జీవులకు మా ఆహ్వానం అంటూ ఆయన పేర్కొన్నారు,దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం.
రిజర్వేషన్లపైరాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ధి పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు, ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు, తెలంగాణలో జరిగిన కులగణన సర్వే దేశమంతా ఆదర్శంగా తీసుకోవడం కోసం కసరత్తులు చేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,సర్వేలో పాల్గొనని 3% జనాభా కోసం మరోసారి అవకాశం కల్పిస్తున్నామని భట్టి వెల్లడించారు ,ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు నమోదు చేసుకోవచ్చు అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,



# సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

- కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా
- రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12( వెలుతురు ):
ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేందప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.



# సంపాదకీయం..

## కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు !

ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్ధరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తమ మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కులఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్ధరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చుమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్ధిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అసరం.

# పంచాయితీ ఎన్నికల వేళ కులాల బుజ్జగింపులు

- బిసీ, ఎస్సీలను దువ్వతున్న రాజకీయపార్టీలు
- చట్టపరంగా సీట్లు ఇచ్చే ధైర్యం చేస్తాయా అన్నదే సమస్య



**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు):**

తెలంగాణలో పంచాయితీ ఎన్నికల వేళ కుటగణన చిచ్చురేపుతోంది. పార్టీపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు. అన్ని పార్టీలు ఇలాగే చేయాలన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టాలని బిజెపి, బిఆర్ఎస్ చేసిన డిమాండ్ ముందుకు రాలేదు. సుప్రీం తీర్పు మేరకు రిజర్వేషన్లు 50శాతం మించరాదు. దీంతో బిల్లు పెట్టే ప్రసక్తి ఉండదు. కానీ రాజకీయంకోసం బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఇప్పుడు అదే నినాదంతో ఊరూవాడా ఊరేగుతోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టింది. అది ఏ మేరకు చట్టబద్ధతతో, ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో కాలమే చెప్పాలి. ఇప్పటికే ఓట్ల కోసం బిసి లెక్కలు వేసిన కర్ణాటక, బీహార్, ఎపి రాష్ట్రాలు బిసి జనాభాకు కొత్తగా చేసిందేమీ లేదు. కేంద్రం చొరవలేకుండా జనాభా లెక్కలకు విలువ లేదని రాష్ట్రాలకు కూడా తెలుసు. జనాహభా లెక్కల ద్వారానే బిసిల లెక్కలు తేల్చాలన్న డిమాండ్ కూడా ఉంది. ఎస్‌సి రిజర్వేషన్లలో విభజనను రాష్ట్రాలు చేసుకో వచ్చని సుప్రీం కోర్టు తేటతెల్లం చేసింది. దీంతో తెలంగాణలో ఓ అడుగు ముందుకు పడింది. అయితే అది సమగ్రంగా లేదని తాజాగా మందకృష్ణ అంటున్నారు. ఎబిసిడి వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు 2024లో సుప్రీం ఈ మాట చెప్పినా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్కటి కూడా రిజర్వేషన్ల అంశంపై చర్చించడం లేదు. ఆయా రాష్ట్రాల్లో ఒత్తిడి కూడా కనిపించడం లేదు. తెలంగాణలో మాత్రమే ప్రభుత్వం అధ్యయన కమిటీని వేసి, 60 రోజుల్లో దళిత ఉపకులాల లెక్కల నివేదిక ఇవ్వాలని అక్టోబర్ 2024లో ఏకసభ్య కమిషన్ నియమించింది. నివేదిక రావడంతో అసెంబ్లీలో దీనిని ప్రవేశ పెట్టారు. ఆమేరకు రిజర్వేషన్లు ప్రకటించారు. తెలంగాణలో బిసిలను, మాదిగలను మచ్చిక చేసుకునే ప్రయత్నాల్లో బిజెపిక దూకుడు పెంచింది. వారికి తామే వారసులం అన్నరీతిలో ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా రాష్ట్రలు ఎస్‌సి రిజర్వేషన్లను ఉపకులాలకు పంచవచ్చని సుప్రీకోర్టు చెప్పింది. తెలంగాణ ఈ విషయంలో రెండు అడుగులు వేసింది కాబట్టి ఆయా నేతలతో వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి అనే వ్యూహంలో ఉన్నాయి. అందుకే ఒకరికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి, మరొకరికి పద్మశ్రీ ఇచ్చింది. తెలివిగా బిసి ఉద్యమనేత కృష్ణయ్యకు రాజ్యసభను, ఎస్సీవర్గీకరణ కోసం పోరాడిని మందకృష్ణకు పద్మశ్రీని ప్రకటించింది. ఇది రాజకీయ లబ్ధికోసంచేసిందే తప్ప ప్రేమతో చేసింది కాదు. ఒకరికి పద్మశ్రీ, మరొకరికి రాజ్యసభ పదవి కట్టబెడితే ఆయా నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాలకు లభించేదేమిటన్నదే ప్రశ్న. కులాల పరంగా వారికి న్యాయం చేయకుండా ఇలాంటి డ్రామాలు చేస్తున్నారు. ఇవ్వాళ్ళ ఈ గౌరవాలు ఇచ్చిన ప్రభుత్వం తమ డిమాండ్లను కూడా సానుకూలంగా పరిష్కరిస్తుందని భరోసా ఇవ్వగలరా. ఇప్పుడు బిసిలకు గాని, మాదిగలకు గాని వారి డిమాండ్లపై నిజాయితీగా పోరాడే కొత్త శక్తితో వీరు ముందుకు రావాలి. రాజకీయంగా సాధించే పటిమను ప్రదర్శించాలి. పంచాయితీ ఎన్నికల్లో ఆయా వర్గాలు తమ డిమాండ్లపై దృష్టి పెట్టి రాకీయ పార్టీల మెడలు వంచాలి.

# కేసులను తప్పదోవ పట్టించే యత్నం

- ఆరోపణలు, ఎదురుదాడలతో బిఆర్ఎస్ డ్రామా

**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**




మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు బిఆర్ఎస్ అన్ని వర్గాలకు ప్రాతనిధ్య పార్టీగా ప్రచారం చేసుకుంటోంది. రైతులపట్ల ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తోంది. వారి సమస్యలపై జిల్లాల వారీగా పోరాటాలు చేస్తోంది. ధర్నాలు చేస్తోంది. హాస్టళ్లలో పురుగుల అన్నం అని గగ్గోలు పెడుతోంది. బిసిలకు కాంగ్రెస్ ద్రోహంచేస్తోందని అంటోంది. జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని అంటోంది. గ్రామీణ వైద్యులకు అన్యాయం జరిగిపోయిందని వారి ధర్నలకు మద్దతు ప్రకటించింది. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో సకల సమస్యలన్నీ కాంగ్రెస్ వల్లనే పుట్టుకు వచ్చాయని ప్రచారం చేసి, ఆయా వర్గాలను దువ్వే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గతంలో ప్రజల్లోకిరాకుండా, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, తొమ్మదిన్నరేళ్లు నిరంకుశంగా పాలించిన బిఆర్ఎస్ ఇప్పుడు చిలకపలుకులతో బయలుదేరింది. ఓవైపు తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ ఏడాది రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని వలపోస్తున్నారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకనో బిఆర్ఎస్ దూరంగా ఉంది. ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేందుకు అవకాశం ఉందని అంటున్నారు. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. అయనపై ఎసిబి విచారణ సాగుతోంది. మొత్తంగా అవినీతి కేసుల్లో బిఆర్ఎస్ నేతలు బయటపడతారా లేక విచారణతో కాలయాపన చేస్తారా అన్నది చూడాలి.

# అయోధ్య ప్రధాన పూజారి కన్నుమూత

- ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మృతి చెందినట్లు ధృవీకరణ

**అయోధ్య,నవంబర్12( వెలుతురు):**



అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి, అయోధ్య ధామ్ ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మహారాజ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. 83 ఏళ్ల వయసున్న పూజారి.. ఫిబ్రవరి 3న బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లక్నో సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతున్న ... ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆచార్య సత్యేంద్ర దాస్ ఈ నెల ప్రారంభంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయనను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సంతాపం తెలిపారు. బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ రామమందిరానికి పూజారిగా ఉన్నారు. బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలోనూ సత్యేంద్రదాస్ కీలక పాత్ర వహించారు. అయోధ్య రామాలయం ప్రధాన పూజారి సత్యేంధ్ర దాస్ 20 ఏళ్ల వయస్సులోనే ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకున్నారు. సత్యేంద్ర దాస్ 34 సంవత్సరాలుగా శ్రీరామ జన్మభూమిలో ప్రధాన పూజారిగా పనిచేస్తున్నారు. ఆయన 1945 మే 20న ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ జిల్లాలో జన్మించారు. సత్యేంద్ర దాస్ తన గురువు అభిరామ్ దాస్ జీ ప్రభావంతో 1958లో అంటే 13 ఏళ్ల వయస్సులో సన్యాసం స్వీకరించారు. అప్పటి నుంచీ ఆయన తన ఇంటిని వదిలి ఆశ్రమంలో నివసించారు. నిర్వాణి అఖాడకు చెందిన దాస్, అయోధ్యలో అందుబాటులో ఉండే సాధువులలో ఒకరు. అయోధ్యతో పాటు, రామాలయంలో జరుగుతున్న పరిణామాలపై... దేశవ్యాప్తంగా అనేక మంది మీడియా వ్యక్తులకు అందుబాటులో ఉండే వారు. రామమందిర ఉద్యమం, ముందుకు సాగే మార్గంపై మీడియా అడిగిన అన్ని ప్రశ్నలకు దాస్ చాలా ఓపికగా సమాధానాలిచ్చేవారు. కూల్చివేత తర్వాత కూడా, దాస్ ప్రధాన పూజారిగా కొనసాగారు. రామ్ లల్లా విగ్రహానికి తాత్కాలికంగా ప్రతిష్టించినప్పుడు పూజలు చేశారు.



## స్వల్పంగా దిగొచ్చిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):**

గత కొద్ది రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు బుధవారం ఊరట కలిగించాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల తులం బంగారం ధర రూ.710 లు తగ్గి 86వేల 670 ల వద్ద ట్రేడ్ అవుతోంది.అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 లు తగ్గి 79వేల 400 లకు చేరింది. ఫిబ్రవరి ప్రారంభం నుంచి బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ప్రారంభంలో 84 వేల 490 లున్న బంగారం ధర.. 12రోజుల్లో రూ. 2వేలకు పైగా పెరిగింది. ఇదే కంటిన్యూ అయితే మే నాటికి బంగారం ధరలు లక్షకు చేరుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో మార్పులను బట్టి బంగారం ధరలు హెచ్చు తగ్గులకు లోను కావచ్చు. బంగారం ధరలు ప్రపంచ మార్కెట్లో బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి రేట్లు,కేంద్రం విధించే దిగుమతి సుంకాలు, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి.

# మాఘ పౌర్ణమితో కుంభమేళాలో పుణ్యస్నానాలు

- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

**ప్రయాగరాజ్,నవంబర్12( వెలుతురు):**

మాఘ పూర్ణిమ సందర్భంగా మహా కుంభమేళాకు లక్షలాది మంది భక్తులు పోటెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు తండోపతండాలుగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి దాదాపు కోటిమంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఇంకా లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. పౌర్ణమి ప్రత్యేక మైన రోజు కావడంతో లక్షలాదిగా తరలివచ్చారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యూపీ ప్రభుత్వం అప్రమత్తం అయింది. కట్టుదిట్టమైన భద్రత కల్పించింది. ఇంకోవైపు యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ స్వయంగా పరిస్థితుల్ని సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇటీవల జరిగిన దుర్ఘటనలు తిరిగి జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎక్కడికక్కడే పోలీసులు మోహరింపజేశారు. ఇదిలా ఉంటే ప్రయాగ్‌రాజ్‌లో ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బాగున్నాయంటూ కితాబు ఇస్తున్నారు. మహా కుంభమేళా ఫిబ్రవరి 26 మహాశివరాత్రి వరకు కొనసాగనుంది.



# డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కు కృతజ్ఞతలు తెలిపిన బిక్షపతి గౌడ్.

**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 12:**



బుధ వారం నాడు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శీలం సాంబశివరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన హయత్ నగర్ కోర్టు భారత అసోసియేషన్ మరియు టిపిసిసి లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొద్దు బిక్ష పతి గౌడ్ తదితరులు,తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా కోర్టులలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్ లను భర్తీ చేయుట కొరకు రాష్ట్రం లోని అన్ని జిల్లా కలెక్టరెట్ లకు ప్రొసీడింగ్స్ పంపించిగా జిల్లా కలెక్టర్స్ జిల్లా జడ్జి లకు ప్రొసీడింగ్స్ పంపినట్లుగా తెలిపారు,తెలంగాణ లోని అందరు జిల్లా జడ్జిలు వాటి ఆధారంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్ ల భర్తీ కొరకు ప్యానెల్ లను కాల్ ఫర్ చేయడం జరిగింది. కావున తెలంగాణ లోని అన్ని జిల్లా లలోని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్ ల భర్తీకి చోరువా చూపిన డైరెక్టర్ అఫ్ ప్రాసెక్యూషన్ శీలం సాంభాశివారెడ్డి ఈ సందర్భంగా సన్మానించి ధన్యవాదములు తెలియచేసి నట్లుగా బిక్ష పతి గౌడ్ తెలిపారు,ఈ కార్యక్రమంలో టీపీపీసీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ చెలిమేళ్ళ గణేష్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సభ్యులతో జోనల్ కమీషనర్ ను కలిసిన కార్పొరేటర్




**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 12:**

హయత్ నగర్ డివిజన్ లోని వినాయక నగర్ కాలనీ సీనియర్ సీటీజన్స్ సొసైటీ మరియు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో ఎల్. బి. నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ ను ముఖ్య అతిథులుగా పాల్గొనాలని సీనియర్ సిటిజన్ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ,ఈకార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ ఆసరా కమిటీ సభ్యులు పాటి యాది రెడ్డి ,బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను ,సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మానసిక నిపుణులచే కౌన్సిలింగ్ ఇప్పించాలి

- **ఇంటర్మీడియట్ బోర్డ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రద గారికి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**

మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు కలిగే భయాన్ని పోగొట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు అయిపోయింతవరకు మానసిక నిపుణులచే కౌన్సిలింగ్ ఇప్పించి వారిలో ఉన్న బయోందోళనలు పోగొట్టాలని కోరుతూ నాంపల్లి లోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఇంటర్మీడియట్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రద గారికి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ పరీక్షలు దగ్గర పడుతున్న కొద్ది ఇంటర్ విద్యార్థుల్లో ఒత్తిడి పెరిగి భయంతో మానసికంగా కృంగిపోయే అవకాశం ఉందని, విద్యార్థులో ఆత్మనూన్యత భావం ఎక్కువగా ఉంటుందని కొంతమంది బయటకు చెప్పుకోలేక తమలో తామే కృంగిపోతారని వారికి మానసిక నిపుణులు, సైకాలజిస్టులచే కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు.యోగా,మెడిటేషన్ తరగతుల వంటివి కూడా నిర్వహించాలన్నారు.తెలంగాణ విద్యార్థి యువజన యువజన పరిషత్ స్టేట్ ప్రెసిడెంట్ బూర శ్రీనివాస్,ఓయూ జేఏసీ ప్రెసిడెంట్ బండి నరేష్,మాల విద్యార్థి సంఘం స్టేట్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్ రాయ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన సతీష్ కు మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సాయం

- **మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**వెలుతురు, ఎల్ బి నగర్, ఫిబ్రవరి 12:**



ప్రమాదవశాత్తు గాయపడిన పలు కుటుంబాలను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బుధ వారం నాడు పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు , అనంతరం వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు, తుంగతుర్తి నియోజకవర్గం అడ్లూరు గ్రామానికి చెందిన నిమ్మగోటి సతీష్ హైదరాబాద్ లో ప్రమాదవశాత్తు గాయపడి కోమాలో ఉన్న స్థితిని చూసి చలించిపోయిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ ఆయన కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అంద చేశారు, మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ వెంట పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అలెటి శ్రీనివాస్ గౌడ్ , తో పాటు గా పలువురు నాయకులు ఉన్నారు,

# వనస్థలిపురంలోని నారాయణ స్కూల్, CBSE, 4వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ -2025లో మొదటి స్థానంలో నిలిచి కొత్త రికార్డు సృష్టించింది




**వనస్థలిపురం వెలుతురు ఫిబ్రవరి 12:**

CBSE (3630155)కి అనుబంధంగా ఉన్న నారాయణ స్కూల్, 2025 సంవత్సరానికి 4వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని గెలుచుకోవడం ద్వారా విద్యార్థులు చదువులోనే కాకుండా మార్షల్ ఆర్ట్స్‌లో కూడా తమ ప్రతిభను నిరూపించుకున్నారని ప్రకటించడానికి చాలా సంతోషంగా ఉంది, ఫిబ్రవరి 9, 2025 ఆదివారం హైదరాబాద్‌లోని సరూనగర్ ఇండోర్ స్టేడియం LB నగర్‌లో జరిగిన 4వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025లో 30 బంగారు పతకాలు, 27 వెండి పతకాలు, ఇరవై నాలుగు కాంస్య పతకాలు మరియు అనేక ఇతర సర్టిఫికెట్లతో పాటు, సమగ్ర అభివృద్ధిని అందించే దృష్టితో విద్యావేత్తలతో పాటు, కరాటే, నృత్యం, సంగీతం, యోగా వంటి పాఠ్యేతర కార్యకలాపాలలో రాణించడానికి వేదికను అందిస్తూ ఈ పాఠశాల నిరంతరం యువ ప్రతిభను పెంపొందించుకుంటోంది. తెలంగాణ నారాయణ గ్రూప్ జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి & AGM రవీంద్ర బాబు మరియు బ్రాంచ్ ప్రిన్సిపాల్ భువనేశ్వరి మరియు హై స్కూల్ కో-ఆర్డినేటర్ జ్యోతి రావు, ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్ స్వప్న, అకడమిక్ డీన్స్ శ్రీమతి స్వప్న & వెంకట్, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణవల్లి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మజ మరియు బ్రాంచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు శ్రీనివాస్ గౌడ్ & రఘునాథ్ రెడ్డి, విద్యార్థులందరినీ, మాస్టర్స్ సెన్సే ఎం. అభి (5వ బ్లాక్ బెల్ట్ డాన్) మరియు సెన్సే కె. వాసుదేవ్ రెడ్డి (బ్లాక్ బెల్ట్ 2వ డాన్) లను వారి అంకితభావం, సంకల్పం, క్రమశిక్షణ మరియు ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసినందుకు అభినందించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి భువనేశ్వరి ప్రసంగిస్తూ, విద్యార్థుల విజయానికి మరియు వారి తల్లిదండ్రులకు తన ఉల్లాసాన్ని మరియు హృదయపూర్వక అభినందనలను తెలిపారు. ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలు, శారీరక మరియు మానసిక ఓర్పు, మెరుగైన జ్ఞాపకశక్తి మరియు అభ్యాసం మరియు రాబోయే కార్యకలాపాలలో సామాజిక నైపుణ్యాలను పెంపొందించే దృక్పథంతో ప్రోత్సాహాన్ని మరియు వేదికను అందిస్తానని ఆమె హామీ ఇచ్చింది. 81 పతక విజేతల జాబితా - జె.శ్రీనిక (స్వర్ణం), జి.శ్రేణిక (స్వర్ణం), సి.లక్ష్మీ ప్రియ (స్వర్ణం), పార్థవి. డి(గోల్డ్), ఆర్.చైత్ర (గోల్డ్), కె.శ్రీ వైష్ణవి(గోల్డ్), జె.సాత్విక(గోల్డ్), జి.శ్రేష్ట(గోల్డ్), ఆరోహి, డి(గోల్డ్), ఆర్.ఆకాంశ(గోల్డ్), శ్రావణి, జి(గోల్డ్), కె.సాన్వి(గోల్డ్), వై.హాన్విక(జి.టి.జి. ఎ.మోక్షిత్ (గోల్డ్), బి.దశాంత్ సాయి (గోల్డ్), ఎన్.మహిజిత్ (గోల్డ్), జె.హర్షత్ (గోల్డ్), దుర్లవ్ (గోల్డ్), యు.అభినవ్ సాయి (స్వర్ణం), బి.మణిత్ (గోల్డ్), ఎస్కె.రెహాన్ (గోల్డ్), ఆర్.అక్షిత్ (గోల్డ్), సి.జి.జి.జి.జి. సాయి(గోల్డ్), నితీష్(గోల్డ్), ఎ.చైతన్య (గోల్డ్), తిరు సాయి(గోల్డ్), బి.ఐషిని (వెండి), ఎం.శ్రేయ (వెండి), రుష్ద (వెండి), జె.నిక్షిత (వెండి), వి.ప్రణిత (వెండి), జె.చైత్ర (వెండి), లోక పావని (వెండి), బి.అద్రిజ (వెండి), పి.దేవేన (వెండి), కాత్యని (వెండి), పి.సమన్విత (వెండి), యు.అక్షయ (వెండి), ఇ.రోషన్ (వెండి), శ్రీ స్కంధన్ (వెండి), కె.ధన్వీర్ (వెండి), కె.శ్రీ వశిష్ట (వెండి), ఎన్.సాధ్విక్ (వెండి), పి.అక్షయ్ (వెండి), కె.తేజస్ (వెండి), సి.పవన్ హరీష్ (వెండి), స్కె. ఫైజాన్ (వెండి), సి. నంద కిషోర్ (రజతం), జి.శ్రీ చరణ్ (రజతం), జి.అఖిల్ (రజతం), కె.రితేష్ (రజతం), డి.సూర్య (రజతం), కె. దేవర్ష్ (రజతం), ఎ. హంసిని (కాంస్యం), టి.లషిక (కాంస్యం), ఎ.తనిక (కాంస్య), డి.సాహస్రా), బి. జి.హేమశ్రీ (కాంస్యం), షేక్ తహ్మీనా (కాంస్యం), ఎం. నందిత (కాంస్యం), ఆర్. జ్ఞానశ్రీ (కాంస్యం), జి. భవ్య శ్రీ (కాంస్య), జె.శరణ్ (కాంస్యం), నందిత్ కృష్ణ (కాంస్యం), ఎం. విహాన్ (కాంస్య), సాయి నిహాల్ (కాంజ్‌కన్.బ్రాంజ్), శ్యామ్ (కాంస్యం), రిజ్వాన్ (కాంస్యం), టి.కృష్ణ కౌశిక్ (కాంస్యం), ఎం.వైశాంత్ (కాంస్యం), జయేష్ (కాంస్యం), వి.రితేష్ (కాంస్యం), బి.ప్రమోద్ (కాంస్యం), కె.సుజయ్ (కాంస్యం), మతీన్ (కాంస్యం).

# భారత మాజీ కుటుంబ సురక్ష పథకంలో ప్రతి ఎక్స్ సర్వీస్ మెన్ చేరాలి

## తెలంగాణ రాష్ట్ర ఎక్స్ సర్వీస్ మెన్ ప్రతినిధి రమేష్ బాబు జగన్నాథం






**శంకర్పల్లి వెలుతురు ఫిబ్రవరి 12**

భారత మాజీ కుటుంబ సురక్ష పథకంలో ప్రతి ఎక్స్ సర్వీస్ మెన్ చేరాలని తెలంగాణ రాష్ట్ర ఎక్స్ సర్వీస్ మెన్ ప్రతినిధి రమేష్ బాబు జగన్నాథం పేర్కొన్నారు. బుధవారం ఎక్స్ సర్వీస్మెన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అసోసియేషన్ టెన్ ఇయర్స్ సెలబ్రేషన్స్ 2025 సందర్భంగా సీనియర్ ఎక్స్ సర్వీస్ మెన్ ఆఫీసర్లకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్యూటీలో ఉన్నవారు మరణాంతరం కూడా ఈ పథకంలో చేరిన




వారి అందరికీ భవిష్యత్తులో చాలా ఉపయోగాలు ఉన్నాయి అన్నారు. వీటికి సంబంధించిన కరపత్రాలను అందరికీ అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్. నరేష్ కుమార్ మాట్లాడుతూ దేశాన్ని కాపాడడానికి సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించే మీ కుటుంబాలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులను విడుదల చేసి గౌరవించాలి అన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు జిలాని, జనరల్ సెక్రెటరీ బొబ్బిలి జగదీశ్వరరావు మాట్లాడుతూ హాజరైన హాజరైన మాజీ సైనికుల వీర గాథలను వారి హోదాలను చక్కగా వివరించారు. ఆ తర్వాత సేవ ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ గారిని శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్మీ కుటుంబాల మహిళలను అసోసియేషన్ కార్యదర్శి ముకుందరావు గౌరవ వందనం చేశారు.

# చేవెళ్ల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ ప్రత్యేక భేటీ



**చేవెళ్ళ వెలుతురు ఫిబ్రవరి 12**

బుధ వారం నాడు ముఖ్యమంత్రి స్వగృహం లో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ నియోజక వర్గ ముఖ్యనాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. వీటిలో ముఖ్యంగా నియోజక వర్గం లో మొదటినుండి కాంగ్రెస్ పార్టీ లో పని చేసిన కార్యకర్తలకు నాయకులకు, సరైన న్యాయం తో పాటు తగు గు ర్తింపు కల్పించాలని భీం భరత్ ముఖ్య మంత్రి గారికి విన్నవించారు. అదే విధంగా పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం తో కూడిన పదవులతో గౌరవించి, వారి శ్రమకు గుర్తింపుకల్పించాలని కోరినట్లు భీమ్ భరత్ తెలిపారు. మరి ముఖ్యంగా ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల లో పార్టీ పట్ల నిబద్ధత తో, చిత్త శుద్ధి తో కష్టపడి పనిచేస్తున్న వారికి కేటాయించి, వారికి తగు గౌరవాన్ని కల్పించాల్సిన ఆవశ్యకతను గౌరవ ముఖ్యమంత్రి గారికి స్వయంగా వివరించారు. తమ సమస్యలను సానుకూలంగా విని సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గారికి చేవెళ్ల కాంగ్రెస్ కేడర్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు పత్రికా ముఖంగా తెలిపారు. ఇదే విషయం పై త్వరలో మళ్ళీ కలసి చర్చించి తమ వినతులను సానుకూలంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం పై భీం భరత్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన వెం నరేందర్ రెడ్డి గారికి, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి రంజిత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ళ పి ఎ సి ఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, దామార్ల పల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , శంకర్ పల్లి మండల సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ , చేవెళ్ళ మండల సీనియర్ నాయకులు మధుసూదన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, శ్రీనివాస్ , సుశాంత్ , నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, సుభాష్ మరియు తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో రాడికల్ మూమెంట్ కు స్థానం లేదు

- **తెలుగు భాషా చైతన్య సమితి**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**



చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారిపై దాడిని తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు పి బడే సాబ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు స్థానం లేదని పేర్కొన్నారు. రాడికల్ మూమెంట్ చెల్లదని హెచ్చరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యము కల్పించి, అత్యంత క్రమశిక్షణతో దేవాలయాన్ని నిర్వహించడం రంగరాజన్ గారి ప్రత్యేకత అని వివరించారు. సమాజంలో అంటరానితనాన్ని తుడిచివేసేందుకు రంగరాజన్ గారు తీవ్రంగా కృషి చేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో వారిపై దాడికి పాల్పడటం అత్యంత హేయమని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని బడేసాబ్ డిమాండ్ చేశారు. ధర్మం కోసం పనిచేసే సంఘాలు, సంస్థలు చట్టానికి లోబడే పనిచేయాలని.. అప్పుడే రామరాజ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. దుండగులను చట్టపరంగా శిక్షించి, రంగరాజన్ గారికి ప్రత్యేక రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఎంపీ, ఎమ్మెల్యే లకు నిరసన సెగలు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12:**



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ,ఎంపీ మల్లు రవి లకు కల్వకుర్తి ప్రాంత ప్రజల నుండి నిరసన సెగలు మొదలయ్యాయి , ఎన్నికల్లో మీరిచ్చిన హామీలు నెరవేర్చి ఓట్లకు రావాలని, అలాగే ఐర్విన్ ను మండలం గా ప్రకటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,ఇక్కడ ప్రమత్తంలో కడుతున్న రిజర్వాయర్ ను రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు, దీంతో ఎంపీ, ఎమ్మెల్యే లను అడ్డుకోవడం తో అక్కడ నుంచి వెళ్లిపోయిన ఎమ్మెల్యే ఎంపీ మల్లు రవి, కసిరెడ్డి నారాయణరెడ్డి లు తమ సమస్యలను వెంటనే పరిష్కరించి ఇక్కడకు రావాలని ప్రజలు డిమాండ్ చేశారు,

# గురు రవిదాస్ మార్గం ఆచరణీయం..

- **బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 12 :**



సామాజిక న్యాయం, ఆధ్యాత్మిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన సంత్ గురు రవిదాస్ మార్గం ఆచరణీయమని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. సంత్ శిరోమణి గురు రవిదాస్ 648 వ జయంతిని పురస్కరించుకొని ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగర కలాన్ లోని సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ ధర్మస్థల్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంత్ రావిదాస్ బాబా సాహెబ్ అంబేద్కర్, కన్షీరామ్,స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు షహీద్ ఉద్దం సింగ్ లాంటి గొప్ప నాయకులకు స్ఫూర్తిగా నిలిచారాన్నారు. భారతదేశంలో సామాజిక న్యాయం, ఆధ్యాత్మిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు సంత్ రావిదాస్ జీవితం ప్రతి వ్యక్తి స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆధునిక సమాజంలో సమానత్వం సౌభ్రాతృత్వం కోసం ఆయన బోధనలు ఎంతగానో అవసరమని ప్రేమే భగవంతుడు అన్న రవిదాస్ తత్వం, మానవాళిని ఐక్యం చేయడానికి నిరంతరం ప్రేరేపిస్తుందని అన్నారు. ఆయన జీవితం సామాజిక మార్పు యొక్క దీపస్తంభంగా నిలిచి ఉంతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంత్ గురు రవిదాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ దామోదర్, ధర్మ ప్రచారక్ కిషోర్ కుమార్, లింగాల విజయ్, మండీగౌరెల్లి మాజీ సర్పంచ్ బండక్రింది కృష్ణ, మేడిపల్లి మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాదిగ జేఏసీ చైర్మన్ కంబలపల్లి భాస్కర్, వైస్ చైర్మన్ పల్లాటి యాదయ్య, ఎంఆర్పీఎస్ మంచాల మండలం అధ్యక్షులు పల్లటి సుధాకర్, ఓయూ విద్యార్థి నాయకుడు కొంకల విజయ్ కుమార్, ఎంఆర్పీఎస్ నాయకులు కుంటి అంజయ్య, బోడా అబ్బయ్య, జోగు అంజయ్య, బోస్పలి అరున్, సంత్ గురు రవిదాస్ ధర్మ ప్రచారకులు శివకుమార్, కనుకూర్తి శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు



ముస్లింల పండుగ షబ్బీ భరత్ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఉన్న మా చేతిలో మరియు స్మశానం వాటికలో శుభ్రత పరిచయ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకట్ స్వామి నగర్ తదితరుల ప్రాంతాల్లో పర్యటించి శుభ్రం చేయించడం జరిగింది

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**

## క్లాస్మేట్ కుమార్తె కుమారులకు మిత్ర బృందం ఆశీర్వాదం.

**కేసముద్రం వెలుతురు ఫిబ్రవరి 12:**



కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురం కు చెందిన బోడ కవిత–రవి నాయక్ ల కూతురు తన్మయి శ్రీ నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుక, కుమారుడు మహిత్ కుమార్ పంచ కట్టు వేడుకలలో రవి నాయక్ క్లాస్మేట్స్ పాల్గొని చిన్నారులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని,నిండు నూరేళ్ల ఆ దేవుడి ఆశీస్సులు వారిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిన్నారులకు బహుమతి ప్రధానం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్స్ మిత్రబృందం చిలువేరు సమ్మయ్య గౌడ్, గొట్టం లక్ష్మినారాయణ, గొట్టం సుభాష్,పబ్బతి సారంగపాణి, ఉపేందర్, చిట్ట కుమార్, అంబాలా కిరణ్ గౌడ్, కంచ కట్టయ్య, గొట్టం సతీష్, యాకయ్య, ఎకాంబ్రం,ముదిగిరి సూరయ్య, సుధాకర్, విజయ్ నాయక్, ఆటో అమీర్, జానీ పాల్గొన్నారు..

## నూతన బస్టాండ్ ను ప్రారంభించిన చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య




**చేవెళ్ళ వెలుతురు ఫిబ్రవరి 12**



చేవెళ్ళ పట్టణ కేంద్రంలో 6 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన మోడ్రన్ బస్టాండ్ ను ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ నూతన బస్టాండ్ ను18 నెలల కాలంలో పూర్తి చేసుకున్నామని, ఈ బస్టాండ్ ను ఎచ్ఎండిఎ నుండి 6 కోట్ల నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. త్వరలో ఇందులో గ్రీనరీ ఎర్పాటు చెయ్యడం జరుగుతుందని,అంతే కాక పాత భవనాన్ని కూడా తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ప్రజలకు అందుబాటులో తీసుకు వస్థామన్నారు. 10 ప్లాట్ ఫాం రోజు 130 బస్సులు వస్తాయి, కొడంగల్, తాండూరు వికారాబాద్, హైదరాబాద్ , షాద్ నగర్ ప్రజలు ఉచిత బస్సు మహాలక్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రంగా రెడ్డి జిల్లా లో ఎక్కడ లేని విధంగా నూతన మోడరన్ బస్టాండ్ నిర్మించారని తెలియజేసారు. మా ప్రాంతం నుండి కూరగాయలు, పండ్లు పండించే రైతులు ఉన్నారు, కాబట్టి అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం వినియోగించుకోవాలని కోరారు.

# ఇది బీసీల విజయం.

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**

కులగణన సర్వేను రీ సర్వే చేస్తామని, అంతేకాకుండా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచి చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం ప్రకటించారు.ఇది బీసీ సంఘాల విజయంగా ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా బీసీల య్నొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మా యొక్క మనోభావాలను గుర్తించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

## శ్రీ మహదేవ్ స్వీట్ హౌస్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్.

- **కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు**
- **కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్**





**కేసముద్రం వెలుతురు ఫిబ్రవరి 12 :**

కేసముద్రం మున్సిపాలిటీలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో శ్రీ మహదేవ్ స్వీట్ హౌస్, టిఫిన్ సెంటర్ ను మంగళవారం కేసముద్రం మండల మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా నాణ్యమైన రుచికరమైన స్వీట్ లను అందించాలన్నారు.ఉప్పరపల్లి రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ స్వీట్ హౌస్ ను మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గూగులోత్ వీరు నాయక్,ఎండి అయూబ్ ఖాన్, నర్సింగం వేంకటేశ్వర్లు, మహేశ్వరచారి, బండారు గోపీనాథ్, నవాజ్ కిరణ్, తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నేతల అండదండలతో చెరువులు, నాలాలు కబ్జా

- **హైడ్రాకు ఫిర్యాదు చేసి ఆక్రమణలు తొలగిస్తాం**
- **వర్షాకాలంలోపు బాక్స్ డ్రైన్లు పూర్తిచేసి వరద ముంపు సమస్యకు పరిష్కారం చెబుతాం**
- **చంపాపేట, హస్తినాపురం డివిజన్లో మధుయాష్కీ గౌడ్ పర్యటన**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12:**



గత పదేళ్ల కాలంలో కొందరు రాజకీయ నేతలు అండదండలతో ఎల్బీనగర్లో చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయని, హైడ్రా కు ఫిర్యాదు చేసి ఆ కబ్జాలను తొలగిస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి మధుయాష్కీ గౌడ్ బుధవారం చంపాపేట డివిజన్లోని ఉదయ నగర్, పద్మా నగర్, సూర్య నగర్, సామ సరస్వతి కాలనీలలో పర్యటించారు. అసంపూర్తిగా వరద నీటి నాలా పనులు నిలిచిపోయిన నేపథ్యంలో ఆ నాలాను పరిశీలించారు. నాలా పనులకు సంబంధించిన మ్యాప్ ను ఈ సందర్భంగా వారు పరిశీలించారు. కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కూడా మధుయాష్కి గౌడ్ , జోనల్ కమిషనర్ లకు వివరించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ నాలాలు చెరువులు ఆక్రమణకు నిదర్శనం హస్తినాపురంలోని చేపల చెరువు అని.ఆ చెరువు ప్రాంతమంతా ఆక్రమణ గురైందని పేర్కొన్నారు. హైడ్రా కు ఫిర్యాదు చేసి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. ఎస్ ఎన్ డి పి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న నాలా నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని, వచ్చే వర్షాకాలంలోపు ఆయా కాలనీవాసులకు వరద నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. నిర్ణీత సమయంలోపు బాక్స్ డ్రైన్ ను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. ఓ ఫంక్షన్ హాల్ కు చెందిన వ్యక్తులు నాలాను ఆక్రమించి పార్కింగ్ కోసం చేపట్టిన నిర్మాణాలపై స్థానికులు ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన మధుయాష్కీ గౌడ్ నాలా ఆక్రమణలు వెంటనే తొలగించేలా అధికారులు చర్యలు చేపడతారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ కార్తీక్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రతాప్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్లో..

హస్తినాపురం డివిజన్లోని వందనపురి కాలనీ సాగర్ ఎంక్లేవ్, రెడ్డి కాలనీలలో కార్పొరేటర్ సుజాత నాయక్ తో కలిసి మధుయాష్కీ గౌడ్ పర్యటించారు. ఆయా కాలనీలలో స్థానికులు ఎదుర్కొంటున్న వరద నీటి సమస్యలను తెలుసుకున్నారు. రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన జిమ్ ను కార్పొరేటర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించగామధుయాష్కి జిమ్ పరికరాలను పరిశీలించారు. కాగా, అసంపూర్తిగా బాక్స్ డ్రైన్ నిర్మాణం కారణంగా వరద కాలనీల మీదుగా ప్రవహిస్తుందని కాలనీవాసులు పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ ను పూర్తి చేయించాలనికోరారు. అంతేకాకుండా బాక్స్ నాలాను ఆక్రమించి షెడ్డు నిర్మించిన తీరును స్థానికులు తీసుకెళ్లి చూపించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ వందనపురి కాలనీ, సాగర్ ఎంక్లేవ్, రెడ్డి కాలనీలలో వరద నీటి సమస్యను తీరుస్తామని, మిగిలిపోయిన బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. వర్షాకాలం వరకు వరద నీటి సమస్యను లేకుండా పరిష్కరిస్తామన్నారు. చెరువులు, కుంటలు, నాలాను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రాకు ఫిర్యాదు చేసి తొలగింప చేస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ,పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, కుట్ల నర్సింహ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నల్ల రఘుమారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయినికేష్,బద్రీనాథ్, బండిగారి శ్రీనివాస్, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షుడు రమేష్ నాయక్, మెరుగు రమేష్ రెడ్డి, ఓరుగంటి నరేష్, రవీందర్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, ఆల వెంకటరెడ్డి, కోటగిరి శ్రీనివాస్,గుర్రం చంద్రశేఖర్, తోకటి కిరణ్, అనసూయ, దాము మహేందర్ యాదవ్ , గణేష్ రెడ్డి, షేక్ షాకీర్, లతా గౌడ్, సరిత, యాదమ్మ , రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదలపై భారాలు తగ్గించాలి. కొనుగోలు శక్తి పెంచాలి.

- **ఆర్ఎస్ఎస్కా సాత్.. అంబానీ, అదానీకా వికాస్.**



**భువనగిరి వెలుతురు ఫిబ్రవరి 12:**

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, పేదలపై భారాలు మోపేలా ప్రవేశపెట్టడానీ డి హెచ్ పి ఎస్ వ్యతిరేకిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక. అనిల్ కుమార్ అన్నారు . దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) బుధవారం రోజున భువనగిరి జిల్లా సమావేశం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో కె దయాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరైనారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ఖనిజ సంపద లూటీ కోసం అడవులను బడా కార్పొరేట్లకు కట్టబెట్టాలని మోడీ సర్కారు చూస్తున్న తీరును ఎండగట్టారు.30 కోట్ల మంది ఉపాధి కూలీలకు రూ.2 లక్షల కోట్లు ఎందుకు కేటాయించలేదు? చేతులెందుకు రావట్లేదు?.కనీస వేతనం రూ.26 వేలు వేతనం ఈ దేశంలో ఉండకూడదా? దాని కోసం సమ్మెలు చేయాలా? కార్మికుల ప్రయోజనాలు పట్టవా? కార్మికులను పట్టించుకోని బడ్జెట్ ఎందుకు? కార్మికులంతా గమ్మగా ఉండటం వల్లనే పాలకులు ఇష్టమొచ్చినట్టు చేస్తూ పోతున్నార న్నారు.రైతులను కూలీలుగా మార్చేందుకు,వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు రూ.10 వేల కోట్లను తగ్గించారనీ,సబ్సిడీలను కుదించారని వివరించారు. రైతులు,కార్మికులు,కూలీలకు వ్యతిరేకంగా ఉంటే ఇది ప్రజా బడ్జెట్ ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు.ఒక్క శాతం కార్పొరేట్ల చేతుల్లో 40 శాతం దేశసంపద పోగుబడుతుంటే ఇంకెన్నాళ్లు అన్నారు.బడ్జెట్లో సరిగా కేటాయింపులు లేవన్నారు.16 శాతం దళితులకు ఐదు శాతం కేటాయించడమేంటి? వారికి దక్కాల్సిన 11 శాతాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సలగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, దాసరి లక్ష్మయ్య, ఇంజా హేమలత, తదితరులు పాల్గొన్నారు

## కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు , విద్యార్థిని లకు పంపిణీ



**వెలుతురు న్యూస్ నూతనకల్ ఫిబ్రవరి 12**

నూతనకల్ మండలంలోని గుండ్లసింగారం గ్రామంలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం లోని 10వ తరగతి విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి సహకారంతో పరీక్షా ప్యాడ్లు,పెన్నులు, స్కేళ్లు ,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సభ్యులు మూడ్ మోహన్ నాయక్ మరికంటి అశోక్, నాగు, పాఠశాల టీచర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు కనబడటం లేదు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి12**

జనంపల్లి గ్రామం బొంత సరస్వతి గారి కొడుకు బొంత హరికృష్ణకు ఉన్న అప్పుల బాధతో తేది 08.02.2025 రోజు సాయంత్రం 05.00 గంటల సమయం లో షాపుకు వెళుతున్న అని చెప్పి వెళ్ళిన అతను ఈ రోజు వరకు తిరిగి ఇంటికి రాలేదని, పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని రామన్నపేట ఎస్సై పి మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ పంచమ వార్షికోత్సవాలు

- దైవాన్ని సక్రమమైన మార్గంలో కొలిచిన వారికి ఫలితాలు ఉంటాయి శంకరానందా స్వామి
- ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**సంస్థాన్ నారాయణపూరం మండలం వెలుతురు ఫిబ్రవరి 12:**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ పంచమ వార్షికోత్సవాల్లో భాగంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజలను ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు హిందూ మత విశ్వాసాలను పెంపొందిస్తున్నారు.చోటు పక్కల గ్రామంలోని భక్తులను శివ దీక్షలు చేయిస్తూ మరో భక్తి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.దైవాన్ని సక్రమమైన మార్గంలో కొలిచిన వారికి ఫలితాలు ఉంటాయి అని శంకరానంద స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, మునగాల రమణారెడ్డి హాజరై పడిపూజ కార్యక్రమంలో పాల్గొని శంకరనంద స్వామి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శివ దీక్ష స్వాములు, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, చిలుకూరి శీను, చిలువేరు అంజయ్య, రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నాయకులు ఉప్పల నాగరాజు, విడం సాయి కిషోర్ నేత, చిలువేరు శంకర్, మహ్మదాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్, సింగం కృష్ణ, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బానోతు కిరణ్ నాయక్, వందనపు రమేష్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి అధిక స్థానాలు ఖాయం

- కాంగ్రెస్ పార్టీ యూత్ మండలాధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 12**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సాధిస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజాపాలనపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను అపోహాలను ప్రజలు నమ్మొద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 14 మాసాలలో పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ప్రస్తుతం రైతులకు రైతు భరోసా ఎకరాకు 6000 చొప్పున పంపిణీ చేశారు అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఒక్క ఇల్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు భూమి లేని పేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయడానికి అర్హులైన వారి జాబితా రూపొందించి లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేపడుతుంటే ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దు అని అన్నారు.

# భూభారతి నూతన చట్టంపై మరియు విత్తన చట్టాలపై నామాపురం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు



**గట్టుప్పల మండలం వెలుతురు ఫిబ్రవరి 12:**

నల్గొండ జిల్లా గట్టుప్పల మండలం నామాపురం గ్రామంలో లీఫ్స్ మరియు గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలు భూ భారతి చట్టం విత్తనచట్టాలు మరియు వ్యవసాయ చట్టాలపై అవగాహన కార్యక్రమంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భూభారతి రూపశిల్పి వ్యవసాయ భూమీ చట్టాల నిపుణులు భూమి సునీల్ ప్రస్తుత వ్యవసాయ భూ భారతి చట్టం రూపకల్పన కమిటీ సభ్యులు గత 24 సంవత్సరాలుగా భూమి హక్కుల పైన వాటి అమలుపైన అనేక పోరాటాలు చేస్తూ వచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధరణి చట్టం



ఏర్పడినది. ఈ చట్టం ద్వారా సంపన్నులకే అనేక లాభాలు జరిగినాయి అని పేదలు భూమిపై హక్కు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు భూమిపై హక్కు ఉండటానికి భూభారతి చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేశామని చట్టం అమలుకు తాసిల్దార్ కు మరియు ఆర్డీవోకు ప్రత్యేక అధికారాలను పొందుపరచడం జరిగిందన్నారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాలు వాటి అమలు వేగవంతం అవుతుందని తెలిపారు ఈ చట్టం తేవడానికి భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో భూ చట్టాలను పరిశీలించి అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపకల్పన చేశామని అన్నారు. భూభారత్ చట్టంలో ఎంతో నైపుణ్యం కలిగిన విజ్ఞానవంతులు ఉన్నారని చట్టం అమలులో చేయడానికి ఎలాంటి లోసికులు జరగకుండా చట్టం ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయింది అందులో భూ హక్కుల పైన ఎన్ని సమస్యలు ఉన్నాయో అని పేపర్ మీద రాస్తే నాకు వచ్చిన ఆలోచన ప్రకారం 90 భూ సమస్యలు వచ్చినాయి అందులో ఇంకా క్రోడీకరిస్తే 75 ప్రధాన సమస్యలు వచ్చినాయి. లీఫ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భూ చట్టాలపై విత్తన చట్టాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకొని నల్గొండ జిల్లాలో లీఫ్స్ మరియు గ్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నామాపురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్న రు. దేశంలో రెవెన్యూ చట్టాలు సుమారు ఐదువేలకు పైన ఉన్నాయని అన్నారు. వీటిపై ప్రజలకు ఎలాంటి అవగాహన లేదని అవగాహన చేసుకుంటే భూసమస్యలు పరిష్కారమయ్యేవని తెలిపారు. విత్తన చట్టాల గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారము విత్తన కంపెనీదారుల నుండి నష్టపరిహారము జిల్లా కన్స్యూమర్ కోర్టుల ద్వారా పొందవచ్చు అన్నారు వీటిపైన సమగ్రమైన అవగాహన కలిగి ఉంటేనే సాధ్యమవుతుందని తెలియజేశారు. తిరందాస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు భూ హక్కుల పైన విత్తనాకుల పైన అనేక సమస్యల పైన ఆగాను లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వము భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు దీనిపై ప్రజలు అవగాహన కల్పించుకొని చట్టాలను అమలు చేసుకునే విధంగా చైతన్యం కావాలని ఈసందర్భంగా రైతులను కోరారు .కరుణాకర్ దేశాయ్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా గత ప్రభుత్వ పాలకులు హైదరాబాద్ చుట్టూ కొన్ని వేల ఎకరాలను దుర్మార్గంగా ఆక్రమించుకున్నారని చట్టంలో ఉన్న లొసుగుల ద్వారా వారికి ఎసులుబాటు కలిగిందని దీనిపైన సోషల్ మీడియాలో అనేక సందర్భాలుగా ప్రస్తావించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి చట్టాన్ని తొలగించాలని రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డితో చర్చించామన్నారు అందులో భాగంగానే భూభారతి చట్టం ఏర్పడింది ఈ చట్టం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జీవన్ కుమార్ హైకోర్టు సీనియర్ న్యాయవాది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూచట్టాల పైన కోర్టులలో లక్షల కేసులు ములుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులతో మధ్యతరగతి భూమి కలిగిన వ్యవసాయదారులు ఎంతో నష్టపోతున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా పేద రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. డాక్టర్ కంచుకట్ల సుభాష్ అధ్యక్షులు గ్రామాభివృద్ధి సేవా సమితి ( గ్రాస్ )స్వచ్ఛంద సంస్థ తరపున మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో భూ హక్కుల పైన విత్తన చట్టాల పైన రైతులు వివిధ సమస్యల పైన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అందులో భూమి సునీల్ రామాపురం గ్రామానికి రావడం ఎంతో సంతోషకరమని వీరి యొక్క అమూల్యమైన సందేశము గ్రామీణ పేద ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. కంచుకట్ల సంపత్ మునుగోడు నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా గ్రామంలో గత ప్రభుత్వాలయంలో ఎమ్మెల్యే మాపార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు 1950 సంవత్సరాలనుండి భూమిని కొనుగోలు చేసిన సాదా బైనామాము ద్వారా ఖరీదు చేసిన భూములు నేటికీ అమలు కాలేదని తెలిపారు ప్రభుత్వాలు ఎన్ని మారినా భూమి మాపై రికార్డులో ఎక్కలేదని కమిషన్ సభ్యులకు రైతులు తెలియపరిచారు మా గ్రామంలో సాదా బైనమాలు ఎక్కువ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మా సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని భూమి సునీల్ కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్, కరుణాకర్ దేశాయ్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవన్ కుమార్, కంచుకట్ల సుభాష్ గ్రాస్ అధ్యక్షులు ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్, కంచుకట్ల సంపత్ మాజీ సర్పంచ్, మహేశ్వరం సతీష్, పగడాల లింగయ్య, గొట్టిముక్కుల ప్రకాష్ రామకృష్ణయ్య కంచుకట్ల యాదయ్య జాజుల యాదయ్య, ఈద ,శేఖర్ సురిగి వెంకటేష్, భీమనపల్లి రాములు మాజీ ఉపసర్పంచ్, దేవనపల్లి ధర్మయ్య నడ్డి లచ్చయ్య జనగాం యాదయ్య హైదరాబాద్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తస్మాత్ జాగ్రత్త రామన్నపేటలో దొంగ బాబాలు?

**అమాయక ప్రజల జీవితాలతో ఆటలు? కోట్లకు పడగెత్తిన దొంగ బాబాలు?**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 12**

మండలానికి చెందిన సుమారు 16 మంది దొంగ బాబాలు శివశక్తుల పేరుతో ఆలయాల పేరుతో బాబాల పేరుతో మండల ప్రజలను మోసం చేస్తున్నారు మండలం ప్రజలనే కాకుండా వివిధ జిల్లాల నుంచి అమాయకమైన వారిని పట్టిపీడిస్తున్నారు.బాధితులు చెప్పిన వివరాల ప్రకారం ఒక దొంగ బాబా ఆరోగ్యం బాగాలేదని తన దగ్గరికి వస్తే మీ ఇంట్లో పండుగ చేయాలి.లేదంటే నీ ప్రాణాలకు రక్షణ లేదు. అని చెప్పగా ఆ కుటుంబం భయభ్రాంతులకు గురై సుమారు ఆ బాబాకు అక్షరాల 40000 కట్నం చదివించినారు. ఇదే 40 వేల రూపాయలు అతని ఆరోగ్యం బాగుపడాలని మంచి హాస్పిటల్ కి వెళ్తే అతను ఆరోగ్యంగా ఉండేవాడు. కానీ ఈ దొంగ బాబా మాటలు నమ్మి అసలే పేదరికం ఆపైన లక్ష రూపాయల అప్పు ఆ పైన అనారోగ్యం కుటుంబం రోడ్డున పడక తప్పదు. ఈ బాబా వలన హైదరాబాద్ నుంచి వచ్చిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తన బిజినెస్ డెవలప్మెంట్ కోసం మరో దొంగ బాబా దగ్గరికి రాక నేను నీ వెంచర్ చూడాలి ఆ వెంచర్లో నేను ఉన్నాను అని అతని దగ్గర పండగ పేరుతో సుమారు 5 లక్షల రూపాయలు వసూలు చేశారని ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారి అదే ఐదు లక్షలు అడ్వర్టైజ్మెంట్ కోసం ఉపయోగించుకుంటే నేడు భావించరు. పూర్తిస్థాయిలో అమ్మేవాడు వాస్తు దోషాల పేరుతో ఆ దొంగ బాబా అతనిని నిండా ముంచినాడు. మంచి ఉద్యోగం వచ్చిందని కుటుంబం మంచిగా సాఫీగా సాగాలని ప్రార్థన చేయమని మరో దొంగ బాబా దగ్గరికి వెళితే నువ్వు ఇవ్వాల్సిన నా మాట ఇవ్వలేదు. కనుక నీ జీవితం సాఫీగా సాగదు. అని శాపనార్థాలు పెట్టడం వలన అతని కుటుంబం మానసిక వేదనకు గురి అయినది. మరో దొంగ బాబా నకిరేకల్ నుంచి వచ్చిన నూతన దంపతులు ఆశీర్వదించమని, రాగా మీకు నేను సంతానం కలిగించాలంటే మీరు నా పండగ చేయాలని లేదంటే మీకు సంతానం కలగదని, వారికి మాయ మాటలు చెప్పి సుమారు 60 వేల రూపాయలు వసూలు చేసినారు. పండగ పేరుతో, తాయత్తుల పేరుతో మరో దొంగ బాబా చిన్న పిల్లలకైతే ఎంత పెద్దవారికైతే ఎంత నా యంత్రం వేస్తే ఎలాంటి దోషాలైనా పోతాయి అని రోజు వేల రూపాయలు సంపాదిస్తున్నాడు. మరో దొంగ బాబా హైటెక్ దొంగ బాబా ఇతనికి ఏకంగా కంపెనీ ఉంది అంటే అతను ఏ రకంగా డబ్బులు సంపాదించాడు అని నమ్మశక్యం కావడం లేదు. ఈ దొంగ బాబా పండగల పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్నాడు. అతని దగ్గర చూపించుకునే వారి ఇండ్లు మాత్రం మట్టి గోడలతో ఉంటాయి. వారిని మోసం చేసే ఈ దొంగ బాబా మాత్రం మూడు అంతస్తుల బిల్డింగ్ కట్టినారు. బినామీ కంపెనీలకు ఓనర్గా మారినారు. దేవుని కొరవడం తప్పుకాదు కానీ అమాయక ప్రజలను పండగల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేయడం, అతను మాత్రం కోట్లకు పాడుగెత్తడం, ప్రతి ఏటా అంగామా చేయడం దోచిన డబ్బును ప్రజలకన్ను వాని వైపు పడకుండా కొంతవరకు ఆర్భాటాలు చేయడం వాని నైజం ఈ దొంగ బాబాల వలన ఎంతోమంది అమాయక దంపతులు అమాయక ప్రజలు లక్షల రూపాయలు పోగొట్టుకున్నారు. అదే లక్షల రూపాయలు వారి కుటుంబం బాగుకోసం ఏదైనా మంచి వ్యాపారం కోసం లేదా వారి ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టుకుంటే బాగుండేది. కానీ ప్రతి వారం ఒక జాతర లాగా జరిగే ఈ దొంగ బాబా వేషాలు ఆ యొక్క ప్రజల పాలిట శాపంగా మారినాయి.

# పించన్ ఇప్పించండి మహాప్రభో

- వికలాంగుల పించన్ కోసం పలుమార్లు దరఖాస్తులు
- ప్రమాదంలో రెండు కాళ్ళు విరగడంతో 95% జీవిత కాలం శారీరక వికలాంగత్వం.
- గతంలో కలెక్టర్ దృష్టికి వెళ్లినా పించన్ అందలేదు
- మునుగోడు ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి ఆదుకోవాలి అని యాదిరెడ్డి కన్నీటి పర్యంతం

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఫిబ్రవరి 12:**



ఓ పక్క రెండు కాళ్ళల్లో ఒక కాలు పూర్తిగా తీసేసి రెండో కాలు విరిగి మొత్తం నడవడానికి ఇబ్బంది మరో పక్కా వృద్ధాప్యం దీంతో ఏ పనిచేసుకోలేని పరిస్థితి.స్వతహాగా ఏ కాయా కష్టం చేయలేక, కదల్లేక, మాట్లాడలేక రెండో మనిషి సాహయముంటే తప్ప కదల్లేని దీనస్థితి. నిత్యం మందులు, వ్యక్తిగత అవసరాలు తీర్చుకునేందుకు పైసలు కావాలి. జీవనన్ని సాగించడానికి అనేక ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధ వికలాంగుడు పింఛన్ కోసం ఎదురుచూస్తున్నాడు. పింఛన్ ఇప్పించండి మహాప్రభో అని వేడుకుంటున్నాడు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక సాయిగోనిబావి గ్రామానికి చెందిన కొలను యాదిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరగడంతో ఒక కాలు పూర్తిగా తీసేయడంతో నడవడానికి ఇబ్బంది పడుతున్నాడు. ఎక్కువ సమయం నిలబడలేడు. అంతేకాకుండా ఏ పని చేసుకోలేని పరిస్థితి. ఆయనకు గజం భూమి కూడా లేదు.యాదిరెడ్డి కి హైదరాబాద్ ఏరియా ఆసుపత్రి రంగారెడ్డి వనస్థలిపురం వారు 95%శాతం జీవిత కాలం శారీరక వికలాంగత్వం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. అయితే ఆ ధృవ పత్రం తో ప్రభుత్వం ఇచ్చే ఆసరా పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్నారు.కానీ ఫించన్ మాత్రం అందలేదు.అయితే ఇట్టి విషయం గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో స్వయంగా కలెక్టర్ యాదిరెడ్డి కి ఫించన్ మంజూరు చేయిస్తా , నీకు వీల్ చైర్ అందజేస్తను అని చెప్పడం జరిగింది.కానీ నేటికీ ఫించన్ రాలేదు మానవతా దృక్పథంతో చెప్పిన మాట వీల్ చైర్ రాలేదు.ఇలా పలుమార్లు జరిగిందని వివరించారు. అధికారులకు తన సమస్యను ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదని వికలాంగులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది.పింఛన్ డబ్బులొస్తేనే కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ ఎప్పుడు పడుతుందోనన్న ఆశతో ఎదురు చూస్తున్న అని కన్నీటి పర్యంతమయ్యారు యాదిరెడ్డి.తనకు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నా బాధను అర్థం చేసుకోనీ తనకు పింఛన్ మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని దీనంగా వేడుకుంటున్నాడు ఆ వృద్ధ వికలాంగుడు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు వెలుతురు ఫిబ్రవరి 12:**
పటాన్ చెరు నియోజవర్గానికి చెందిన 17 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రూ. 8,85,500/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పంపిణి చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందుకు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని, ఆర్థిక స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధ పడుతూ వైద్య సేవలకు డబ్బులు లేని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు .

## సాంకేతిక సమస్య కారణంగా పత్తి కొనుగోలు నిలిపివేత

- జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి.షాబొద్దీన్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 12**



మంచిర్యాల జిల్లాలో ఈ నెల 10వ తేదీ ఉదయం నుండి ఆధార్ సర్వర్ డౌన్ ఉండటంతో సాంకేతిక సమస్య కారణంగా సి.సి.ఐ. వారిచే పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి.షాబొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. సి.సి.ఐ. ద్వారా పత్తి కొనుగోలు చేయు సమయంలో పత్తి రైతుకు ఆధార్ ప్రామాణికం కావడం లేదని, ఈ కారణంగా వ్యవసాయ మార్కెట్ యార్డు చెన్నూర్, బెల్లంపల్లి, లక్షెట్టిపేట లలో పత్తి కొనుగోళ్ళు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఆధార్ సర్వర్ పునఃరుద్దరణ తరువాత పత్తి కొనుగోలు విషయాన్ని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని, రైతులు ఈ విషయాన్ని గమనించి మార్కెట్ యార్డుకు పత్తిని తీసుకురావద్దని, వ్యవసాయ మార్కెట్ కమిటీకి సహకరించాలని కోరారు.

## శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయానికి ప్రారంభమైన రోడ్డు పనులు

- ఎన్నో ఏండ్లు ఎదురుచూస్తున్న భక్తులకు రోడ్డు మార్గం ప్రారంభంతో కల నెరవేరబోతుంది





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 12**
శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి బుగ్గ దేవాలయం రోడ్డు పనులు ప్రారంభించారు రోడ్డు మార్గం అందుబాటులోకి రావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృషితోనే రోడ్డు మార్గం ప్రారంభమైందని , గ్రామస్తులు ప్రజలు కాంగ్రెస్ నాయకులు, అన్నారు బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ రాజరాజేశ్వర స్వామి బుగ్గ దేవాలయంకు రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈరోజు ప్రారంభం కావడానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎన్నో పర్మిషన్స్ హైదరాబాద్ నుండి రోడ్, భవన నిర్మాణ శాఖ నుండి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి ఈ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గం తరపున మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీ మేలు ఎప్పటికీ మర్చిపోము అంటూ ప్రతి ఒక్క జనరేషన్ గుర్తింపు ఉంటుందన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 12**



మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం లోని కూరగాయల మర్కెట్ దగ్గర అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ ,టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి కొనసాగింపుగా దాతల కోరికపై బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 313వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
దర్మరావు పేట కాసిపేట వాస్తవ్యులు వంశిధర్ రావు మాజీ సింగల్ విండో చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు,చిరు వ్యాపారులకు,సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగిందన్నారు.
అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 313వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగిందన్నారు.
ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు పుస్కూరి వంశిధర్ రావు, పుస్కూరి శ్రీ తేజ, రామటెంకి వాసుదేవ్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,నాగుల సురేష్ యం డి యుసుఫ్, పాల్గొన్నారు

## ఆర్యవైశ్య మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు గా లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త

- సమాజంలోని అందరికీ సేవ చేస్తూ ఆర్యవైశ్య మహాసభ ఖ్యాతిని పెంపొందిస్తా
- శక్తివంచన లేకుండా కృషి చేసి ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి కృషి
- మెదక్ జిల్లా అధ్యక్షులు గా ఎన్నుకున్న జిల్లా ఆర్యవైశ్య పెద్దలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు
- జిల్లా అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త

**తూప్రాన్, వెలుతురు ఫిబ్రవరి, 12:**
ఆర్యవైశ్య మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు గా తూప్రాన్ మున్సిపల్ 6వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ను నియమిస్తూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 9వ తేదీన పల్లెర్ల రవీందర్ గుప్త తన నామినేషన్ దాఖలు చేయగా పోటీలో ఉండడానికి ఎవరు కూడా ముందుకు రాక పోవడంతో సింగిల్ నామినేషన్ పత్రాలను పరిశీలించి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రేణికుంట్ల గణేష్ గుప్త, కోశాధికారి కొండ్లె మల్లిఖార్జున్ లు మాట్లాడుతూ తూప్రాన్ ఆర్యవైశ్య ముద్దు బిడ్డ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త సమాజ అభివృద్ధికి, ఆర్యవైశ్యుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా ఎనలేని కృషి చేసి ఆర్యవైశ్య మహాసభ ఖ్యాతిని పెంచాలని సూచిస్తూ వాసవిమాత దీవెనలతో లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలు కాలుగాలని కోరారు. అనంతరం ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ ఈ మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ గుప్త, గౌరిష్ గుప్త గారికి, అలాగే తన ఎన్నికకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన మెదక్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ చంద్రపాల్ గుప్త, మార్గదర్శకులు శివనంది నారాయణ సార్,



మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, మెదక్ జిల్లా రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు వట్నూరి వీరేశం గుప్త, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు చెగుంట రాజు గుప్త, కాళ్ళాకల్ మాధంశెట్టి వెంకటేష్ గుప్త, బుక్క అశోక్ గుప్త, పల్లెర్ల బాలేశ్ గుప్త, కోవూరి శ్రీనివాస్ గుప్త లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గా నియమించి నందుకు పదవికి న్యాయం చేసి సద్వినియోగం చేసుకోని అందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనదైన శైలిలో సామాన్యులకు సైతం తన సేవా కార్యక్రమాలు అందేలా కృషి చేసి ఆర్యవైశ్య మహాసభ ఖ్యాతిని ఆర్జించిపెట్టి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చి ఉన్నత స్థానం లో నిలుపెందుకు అందరి సహకారం తో తనకున్న అనుభవాన్ని క్రోడీకరించి కృషి చేస్తానని చెప్పారు. తన సహచర ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడుతూ ఎక్కడైతే తన అవసరం సహకారం ఉందో గుర్తించి అక్కడ ఖచ్చితంగా ముందుండి వాసవిమాత చల్లని దీవెనలతో సేవ చేస్తానని తెలిపారు.

## తల్లిదండ్రుల దీవెనలే పిల్లలకు శ్రీరామ రక్ష...

- ఘనంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో సామూహిక తల్లిదండ్రుల పూజా కార్యక్రమం
- పూజలు నిర్వహించిన సంత్ శ్రీ ఆశారాంజీ ఆశ్రమం, యువ సేవా సంఘ్

**బొల్లారం వెలుతురు ఫిబ్రవరి 12:**
జన్మనిచ్చిన తల్లిదండ్రుల దీవెనలు పిల్లలకు శ్రీరామ రక్ష అని సంత్ శ్రీ ఆశారాంజీ ఆశ్రమం మరియు యువ సేవా సంఘ్





సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక తల్లిదండ్రుల పూజా కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం, బాచుపల్లి, మల్లంపేట, మియాపూర్, ఆర్.సి. పురం మరియు చుట్టుపక్కల ప్రాంతాల పాఠశాలల నుండి వేలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని తల్లిదండ్రులను వారివారి పిల్లలు పూజించి, వారికి ప్రదక్షిణలు చేసి, వారి ఆశీర్వాదాలను తీసుకొని ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకోవద్దని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ఫిబ్రవరి 14కి ముందు 2025 జనవరి మరియు ఫిబ్రవరిలో భారతదేశంలోని వేలాది పాఠశాలల్లో నిర్వహించబడింది. కాగా ఫిబ్రవరి 11న రాత్రి సమయంలో బొల్లారంలోని శ్రీ శ్లోకా ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 32 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సుమారు 4000 మందికి పైగా తల్లిదండ్రులు మరియు పిల్లలు హాజరయ్యారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంతో అభినందించారు.
సానుకూలతతో నిండిన ఈ అద్భుతమైన కార్యక్రమంలో పిల్లలు సమిష్టిగా వేలాది మంది తల్లిదండ్రులను పూజించి, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, 'మీ తల్లిదండ్రులను మర్చిపోవద్దు' మరియు 'మాత్ పితా గురు ప్రభు చార్నోన్ మే ప్రణవత్ భారం బార్' వంటి భజనలు ప్రదర్శించబడినప్పుడు, కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు మరియు వారి పిల్లలు తీవ్రంగా ఏడ్వడం ప్రారంభించారు మరియు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగ దృశ్యం కనిపించింది. పిల్లలందరూ తమ తల్లిదండ్రుల పాదాలకు తల వంచి, వారిని గొప్పతనానికి నడిపించే మరియు జీవితంలో విజయ శిఖరాన్ని తాకే వారి సూచనలన్నింటినీ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. 2007 సంవత్సరంలో సంత్ శ్రీ ఆశారాంజీ బాపు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న తల్లిదండ్రుల పూజా దినోత్సవాన్ని జరుపుకుంటామని సంకల్పం చేశారు. గత 16 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిరంతరంగా నిర్వహించబడుతోందని కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వి. చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ కొత్వాల్ ఆనంద్ కృష్ణ రెడ్డి,కొత్వాల్ రాజి రెడ్డి,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, వాగ్దేవి పాఠశాలల కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం, కార్యక్రమ నిర్వాహకులు శరత్ పోతుల, అశ్విన్ పతంగ్, ఆశీస్ అగర్వాల్, విజయ్ పారిక్, మాలతి, డా.వికాస్ శర్మ , మనోజ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వదేశీ భావజాలంతో దేశం ఆర్థికంగా మనుగడ సాధిస్తుంది..

- స్వదేశీ మేళాతో ఉత్పత్తులు, వ్యాపారులకు, కళాకారులకు గుర్తింపు...

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 12:**
స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళాతో స్థానిక కళాకారులు , ఉత్పత్తులు , వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడంఅభినందనీయమని , స్వదేశీ భావజాలం కలిగి ఉండి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా, కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తుందని స్వాలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి జగదీష్ జి , రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ తెలంగాణ పూర్వ సంఘ్ చాలాక్ బుర్లా దక్షిణామూర్తి అన్నారు. బుధవారం స్వదేశీ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారూ మాట్లాడుతూ ముఖ్యంగా స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధి తో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సహకారం చేసే అద్భుత తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ



వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడంలో సహాయపడుతుందని , ప్రజలు స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానంగా స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా తో పాటుగా ఉద్యోగం, వ్యాపారం



లల్లో రాణించలని, ఉద్యోగం ఇచ్చే స్థాయి కి ఎదగాలని ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరిండిన్డెంట్ సుంకర శ్రీనివాస్ , ఐ వి వై స్కూల్ చైర్మన్ పసువుల మహేష్ సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై పై సూచనలు చేసి, విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దికోవడానికి పలు ఉదాహరణలు చెప్పారు. . ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు ముక్క హరీష్ బాబు, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరో తిరుపతి.....గంగపూర్ జాతర

### వైభవంగా గంగాపూర్ జాతర



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 12**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం గంగాపూర్ గ్రామంలోని పురాతన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు జరిగే వార్షిక జాతర కోసం సర్వాంగ సుందరంగా అలంకరించబడుతోంది.
13వ శతాబ్దపు ఆలయం బాలాజీ ఆలయం ఈ జిల్లాలోని ప్రధాన యాత్రా కేంద్రాలలో ఒకటి, దీనిని 13వ శతాబ్దంలో గంగాపూర్ శివార్లలో ఒక వాగు ఒడ్డున నిర్మించారని నమ్ముతారు. మండల కేంద్రం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయాన్ని హిందూ క్యాలెండర్ సంవత్సరంలో పవిత్రమైన మాఘ మాసంలో పౌర్ణమి రోజున భక్తులు దేవతను పూజించడానికి ఆలయాన్ని సందర్శిస్తారు. పురాణాల ప్రకారం, వెంకటేశ్వర స్వామికి గొప్ప భక్తుడైన ముమ్మడి పోతజీ ప్రతి సంవత్సరం తిరుమలను సందర్శించి ప్రార్థనలు చేసేవాడు. ఒక సంవత్సరం, పోతజీ అనారోగ్యం కారణంగా తిరుమలను సందర్శించలేకపోయాడు, వృద్ధాప్యంలో తీర్థయాత్రకు వెళ్లలేకపోవడంతో నిరాశ చెందాడు. అప్పుడు బాలాజీ కలలో కనిపించి, కొండను తవ్వితే తాను (ప్రభువు) లోపల కనిపిస్తానని చెప్పాడు. దీని ప్రకారం, పోతజీ ఒక రాతి కొండలో ఒక రంధ్రం చేసి, కొంతకాలం తర్వాత ఒక భగవంతుని విగ్రహాన్ని కనుగొన్నాడు. అతను ప్రతి మాఘ పౌర్ణమి రోజున విగ్రహాన్ని పూజించి ప్రత్యేక ప్రార్థనలు చేసేవాడు. కాకతీయ రాజవంశ పాలకులు 16వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని సందర్శించి, పద్మావతి దేవత విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆలయం ముందు ఒక పవిత్ర చెరువును నిర్మించారు. అయితే, శతాబ్దాలుగా ఆ చెరువు కనుమరుగైంది. కానీ, ఆ గుసపం ఇప్పటికీ మందిరం పైన కనిపిస్తుంది.



## వనపర్తి జిల్లాకు ఐటి టవర్ మంజూరు

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు ):**
వనపర్తి జిల్లాకు ఐటి టవర్ మంజూరు అయిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు. బుధవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయ మీడియా సెంటర్‌లో విలేకరుల సమావేశంలో జి. చిన్నారెడ్డి ఐ.టి టవర్ మంజూరు అంశాలను వెల్లడించారు. వనపర్తి లో ఐటీ టవర్ నిర్మాణం కోసం రూ 22 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఐ టీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి పట్టణ శివారులోని నాగవరం గ్రామంలోని రెండు ఎకరాల స్థలంలో ఐటీ టవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 25 వేల చదరపు అడుగులలో ఐటి టవర్ భవన నిర్మాణం జరుగుతుందని ఈ భవనంలో ఏకకాలంలో 250 మంది ఐటి ప్రొఫెషనల్స్ పనిచేసుకునే సౌకర్యం ఉంటుందని చిన్నారెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతంలో ఐటి హబ్‌లను అభివృద్ధి చేయడంలో భాగంగా వనపర్తికి ఐటి టవర్ మంజూరు అయ్యిందని, సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి సౌకర్యం కల్పించేందుకు ఈ ఐటి టవర్ ను వనపర్తి లో ఏర్పాటు చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి కి మంజూరైన ఐటి టవర్‌ను ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఐటి ప్రొఫెషనల్స్‌కు ఐటి టవర్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని వనపర్తి జిల్లాకు ఇది శుభవార్త అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి ప్రాంతంలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల ఐటీ టవర్ మంజూరు అయిందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.

# పిల్లలు, మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 12**

పిల్లలు, మహిళల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఫైనాన్స్ లిటరసీ కార్యక్రమ ప్రతినిధి లిప్సికతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బాలిక రక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పి.సిపి.ఎస్. డి.టి. యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధారణ చట్టం), లింగ వివక్షత- లింగ సమానత్వం, సౌభ్రాతృత్వం బాల్య వివాహాల నిరోధక చట్టం, ఆన్లైన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, సఖి సర్వీసెస్ హెల్ప్లైన్ నం.181, చైల్డ్ హెల్ప్ లైన్ నం.1098, మహిళా హెల్ప్ లైన్ నం. 1930, డిజిటల్ ఎడ్యుకేషన్, పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నం. 14567, పోక్సో యాక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నం.112, సుకన్య సమృద్ధి యోజన, మిషన్ వాత్సల్య కార్యక్రమాలు, చట్టాల గురించి తెలుసుకోవాలని, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి, మహిళా సాధికారత అంశాలపై వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించాలని తెలిపారు.

# తీగలగుట్టపల్లి 120 సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడండి..



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 12:**

కరీంనగర్ పట్టణం తీగల గుట్టపల్లిలోని 120 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూమిని తప్పుడు డాక్యుమెంట్లతో కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పట్టణ 20 డివిజన్ బిజెపి నాయకులు బారి జితేందర్ బుధవారం రోజున మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశారు. 120 సర్వే నెంబర్ లో ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం, అమృత్ పథకం కింద వాటర్ ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే ఇట్టి సర్వే నంబర్లో దాదా 12 గంటల భూమిని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించి తప్పుడు పత్రాలతో విక్రయాలు పడుతున్నారని , ఇందులో కొందరు మాజీ ప్రజా ప్రతినిధుల హస్తం, ప్రమేయంతో ఈ భూ కబ్జా వ్యవహారం నడుస్తుందని తెలిపారు. 120 సర్వే నెంబర్లు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా చర్యలు చేపట్టి , భవిష్యత్తు ప్రజా అవసరాల కోసం వినియోగించడానికి, భూమిని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీజేపీ సీనియర్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**

బీజేపీ సీనియర్ నాయకులు నాంపల్లి వేణుగోపాల్ మాతృమూర్తి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉష్కం రఘుపతి అకుల ప్రవీణ్. రాకేష్. తదితరులున్నారు.

# 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చండి

- అప్పుడే ఓట్లు అడగడానికి రావాలి
- బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

**వేములవాడ,ఫిబ్రవరి12( వెలుతురు ):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు కల్పించిన తర్వానే ఓట్లు అడగాలని బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓటు అడగాలని, 7500 కోట్లు ఫీజు రీయింబర్స్ ఇప్పించిన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లు అడగాలన్నారు. నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా వేములవాడలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశలంఓ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ.. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 12 లక్షల 75 వేల పన్ను మినహాయింపు ఇచ్చింది..చాలా మందికి వేసులు బాటు లభించింది?60 ఏళ్ల నుండి కానిది మోడీ కి దక్కింది..ఒక్క ఉద్యోగికి లక్ష రూపాయలు లాభం ఉందన్నారు.60 సంవత్సరాల కాలంలో యువకులకు కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది?56 వేలు అకౌంట్ లో వేసిన తర్వాత ఓట్లు అడగాలని, ఫీజు రిమాంబర్స్ ఇప్పిస్తానే కాలేజి లు నడుస్తాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉన్న విద్యా సంస్థలో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు వారి కనీస వసతులు కూడా లేవన్నారు. ఆరు గ్యారంటీ లు నెరవేర్చిన తర్వాత ఓట్లు అడగాలని ఆయన వ్యాఖ్యానించారు. దేశమంతా బీజేపీ వైపు ప్రజలు చూస్తున్నారని అంజిరెడ్డి అన్నారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూ.చా. తప్పకుండా ఆచరించాలి

- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 12**



స్థానిక సంస్థలు ఎన్నికలు రానున్న సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి అందిస్తున్న శిక్షణలో నేర్చుకున్న అంశాలను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఆచరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి స్టేజ్-1, 2 ఆర్.ఓ.లు, స్టేజ్-1 ఎ.ఆర్.ఓ., మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, హ్యాండ్ బుక్



నిర్వహణ, ఎన్నికల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ రాబోవు సర్పంచ్, వార్డు సభ్యులు, ఎం.పి.టి.సి., జెడ్.పి.టి.సి. స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ఈ క్రమంలో అందిస్తున్న శిక్షణను ఏకాగ్రత్తతో నేర్చుకోవాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి గడువు ముగిసేంత వరకు అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలో నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సర్పంచ్, ఎం.పి.టి.సి. స్థానాలకు గులాబి రంగు బ్యాలెట్ పేపర్, జెడ్.పి.టి.సి., వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, జోనల్, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్, సహాయకులు ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఫారాలు, కవర్లు, పోలింగ్ సామాగ్రి అవసరమైన మేరకు సమకూర్చడంతో పాటు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రాన్స్లో యుద్ధవీరులకు మోడీ నివాళి

- మార్సెయిల్లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12( వెలుతురు ):**

ఫ్రాన్స్లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్షిప్కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్లో మాక్రాన్తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.



# నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
- రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం




**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు ):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించొద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీ లు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పింది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటీడీపీ చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పిత అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. ఇప్పటికే మహారాష్ట్ర, హర్యానా రాష్టాల్రు కల్పిత అభ్యర్థి విధానం ను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.

## బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోతున్నాయి

- మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి12( వెలుతురు ):**

బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లోని ల్యాబ్కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు. బుధవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. పౌల్ట్రీలలో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీలలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మరోవైపు తెలంగాణలో సైతం లక్షలాది కోళ్లు ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నాయి. ఇక మార్కెట్లో చికెన్ ధరలు సైతం అమాంతంగా పడిపోయాయి. కేజీ చికెన్ ధర రూ. 150గా ఉంది. అయినా చికెన్ కొనుగోలు చేసేందుకు వినియోగదారులు భయాందోళనలకు గురవుతోన్నారు.

# మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానాలకు రంగం సిద్ధం

- నాలుగేళ్లు గడుస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీ పావులు
- పరిస్థితులకనుగుణంగా నిర్ణయం
  - మాజీ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్



**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి కావడంతో ఏ క్షణంలోనైనా మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసీ రాజకీయాలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై నిర్ణయం ఉంటుందని చెప్పారు. నెంబర్ గేమ్‌ను బట్టి మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం ఉంటుందని తెలిపారు. బీసీ మూవ్‌మెంట్ తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉందని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన కులగణన సర్వేలో చాలా తప్పులు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ చేసిన సర్వేలో బీసీలు 51శాతం మంది ఉన్నారన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు 90 శాతం మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా పిల్లలున్నారని చెప్పారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి లెక్కలు లేవన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే బీసీలు ఒప్పుకోరని చెప్పుకొచ్చారు. పునర్విభజన జరిగితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు తెలంగాణకు తగ్గుతాయన్నారు. ప్రభుత్వం రీసర్వే చేస్తే కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొంటారని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాక రేవంత్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

# కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

- చికెన్ తక్కువగా తినాలని సూచనలు
- ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు



**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుందటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడించారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.

# జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదు

- బుద్ధితెచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలి
  - మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి,ఫిబ్రవరి12వెలుతురు):**
జగన్ కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వటానికి ఇష్టపడలేదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి మంత్రి కొల్లు రవీంద్ర వినితులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, పల్లా శ్రీనివాస్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్ అనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఏపీలో బటన్ నొక్కే సీఎం పోయి అభివృద్ధి కాంక్షించే నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బర్డ్ ఫ్లూపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు. బర్డ్ ఫ్లూపై సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు. వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని.. అలా చేస్తే వదలబోమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి

- టెక్నాలజీని వినియోగించుకొని ప్రగతిని సాధించాలి : ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు




**అమరావతి,ఫిబ్రవరి12(వెలుతురు):**
రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి చెందుతుందని, దానికనుగుణంగా ఆలోచనాలు చేసినప్పుడే ప్రగతి పథంలో నడవగలుగుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. 1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని చంద్రబాబు తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవలో భాగస్వాములమవుతామన్నారు. నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్స్ పొందవచ్చునని చెప్పారు. వివిధ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి ముం దుకొచ్చే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిరపాలన ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. 2019లో తెలుగు దేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే.. ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్ల ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 15 శాతం ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల క్యూ

- లోకేశ్‌ను కలిసిన ఫార్చ్యూన్ కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
- పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం



**అమరావతి,ఫిబ్రవరి12(వెలుతురు):**
ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చ్యూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ ఛైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై నారా లోకేష్ చర్చించారు. ఏపీలో పెట్టుబడులకు ప్రస్తుత అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరణ ఇచ్చారు. నూతనంగా తీసుకువచ్చిన ఐటీ పాలసీల గురించి లోకేష్ ప్రస్తావించారు. కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాకపోవడంతో ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకలేదు. దీంతో యువత చాలా నష్టపోయింది. గత జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమల ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

# కాల్‌మనీ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి

- ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ కోట్లలో వసూలు



**అమరావతి,ఫిబ్రవరి12(వెలుతురు):**
కాల్‌మనీ కేసులో సంచనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని కావలిలో మనీస్కాం వెలుగు చూసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ ఆగడాలు మీతిమిరిపోయాయి ఇప్పుడు ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. కావలిలో మనీస్కాం ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ రూ.వందల కోట్ల కుంభకోణాలను వెలుగులోకి వచ్చింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో మనీ స్కాంలు. మక్తల్, రాయచూర్, నరసరావుపేట, కాకినాడలో ఆర్థిక నేరాలువెలులుగోకి వచ్చాయి. కొన్నేళ్లుగా పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతూ కావలిలో మహబూబ్ సుభానీ మకాం వేసినట్లు పోలీసులు తెలిపారు.మక్తల్‌లో రూ.200కోట్లు స్వాహా చేసినట్లు మహబూబ్ సుభానీపై ఆరోపణలు వచ్చాయి. మక్తల్ ప్రాంత పీఎస్‌లలో మహబూబ్ సుభానీపై నాలుగు కేసులు నమోదయ్యాయి. ఏబీఎన్ కథనాలు చూసి కావలికి మక్తల్ బాధితులు చేరుకుంటున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డిని ఫోనులో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీహరి అభినందించారు. ప్రజలు మోసపోతున్న వైనాన్ని పసిగట్టి పోలీసులని అలెర్ట్ చేయడంపై కావ్యా కృష్ణారెడ్డిపై ప్రశంశలు కురిపించారు. కాగా.. కావలిలో భారీ మనీ స్కాం బయటపడింది. ప్రజల నుంచి రూ. 78 కోట్లు వసూలు చేసి మహబూబ్ సుభానీ పరారయ్యాడు. ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి చొరవతో ఈ కుంభకోణం బహిర్గతమైంది. ఇందుకు సంబంధించి మహబూబ్ సుభానీపై పోలీసులకు పెద్ద సంఖ్యలో బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. ముసునూరులో సుభానీ ఏడాదిన్నర నుంచి అనంతర్థ అసోషియేట్స్ పేరుతో కార్యాలయం కొనసాగిస్తున్నాడు. కొందరు పోలీసులు అతనితో చేతులు కలిపి ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేశాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మహబూబ్ సుభానీతో కలిసి పోలీసులే ఏజెంట్లుగా వ్యవహరించారు. మొదట్లో ఇద్దరు తహసీల్దార్లు, సీఐ, డీఎస్పీ ర్యాంక్ పోలీసు అధికారులు పెట్టుబడులు పెట్టి రూ. కోట్లలో రాబట్టుకున్నారు. మహబూబ్ సుభానీ పరారైన విషయం తెలుసుకుని బాధితులు అనంతర్థ అసోషియేట్స్ కార్యాలయం వద్దకు భారీగా వస్తున్నారు.

# ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- మరిన్ని పుష్పక్ సర్వీసులను నడపనున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. మరిన్ని పుష్పక్ సర్వీసులను నడపనున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని బస్సులు సర్వీసులందిస్తుండగా.. మరో 6 సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బస్సులు సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీదుగా రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. మొత్తం ఆ బస్సులు 24 ట్రిప్పులు నడుపుతున్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రాణిగంజ్, సెక్రటేరియట్, రవీంద్రభారతి, హజ్‌హౌజ్, నాంపల్లి, గాంధీభవన్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్, బహదూర్‌పుర, ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి మద్యాహ్నం




12.55 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.55 గంటలకు చివరి బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి మద్యాహ్నం 12.50 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.50 గంటలకు చివరి బస్సు బయల్దేరుతుందని అన్నారు. ప్రయాణికులు ఈ విషయాలను గమనించాలన్నారు. కాగా, పుష్పక్ బస్సుల నడుపుతుండటంతో ప్రయాణికులకు టెన్షన్ తీరనుంది. ప్రస్తుతం పలువురు ఎక్కువ డబ్బులు చెల్లించి క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్తుండగా.. ఇప్పుడు ఆ తిప్పలు తప్పనున్నాయి.

అధికారుల తనిఖీలతో నిలిచిన బస్సులుఇక హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారుల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలకు భయపడి ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు వనస్థలిపురంలోనే నిలిపివేశారు. రవాణాశాఖ అధికారుల తనిఖీలు పూర్తయ్యే వరకు బస్సులను సిటీలోకి తీసుకెళ్లబోమని డ్రైవర్లు ప్రయాణికులకు తెగేసి చెప్పారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా ట్రావెల్స్ కాల్ సెంటర్లకి కాల్ చేసి మాట్లాడితే వారు నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైనా పత్రాలు లేకుండా రోడ్లపై బస్సులు ఎలా నడుపుతున్నారని డ్రైవర్లను నిలదీశారు. బస్సుల్లో వృద్ధులు, చంటి పిల్లలు ఉన్నారని.. తాము వెళ్లాల్సిన చోటుకు తీసుకెళ్లకుండా ఇక్కడే గంటలకొద్ది నిలిపేయటం ఏంటని మండిపడ్డారు. డ్రైవర్, కాల్ సెంటర్ల నుంచి సరైన స్పందన రాకపోవటంతో కొందరు క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్లిపోయారు.

# నన్ను రాజకీయాల్లోకి లాగకండి




## లైలా హీరో విష్వక్ సేన్ పోస్ట్

'లైలా' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు పృథ్వీ చేసిన రాజకీయ వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విష్వక్ సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. అయినా 'లైలా'కు వ్యతిరేకంగా ఎక్స్ వేదికగా పోస్ట్లు మాత్రం ఆగడం లేదు. తాజాగా దీనిపై విష్వక్‌సేన్ మరోసారి స్పందించారు. తనను, తన సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దంటూ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా పాట పోస్టర్‌లను విష్వక్ సేన్ షేర్ చేశారు. 'నా సినిమాకు సంబంధించిన ప్రతి పోస్టర్.. నా సినిమాకు సంబంధించింది మాత్రమే. సినిమాల పోస్టర్స్, పోస్ట్‌లను షేర్ చేసే ప్రతిసారీ రెండుసార్లు ఆలోచించలేను. ఈ ఫొటోలో ఉంది సోనూ మోడల్.. ఫిబ్రవరి 14న మీ ముందుకు వస్తున్నాడు' అని అన్నారు. ఇక ఎక్స్‌లో ట్రెండ్ అవుతోన్న బాయ్‌కాట్ లైలా హ్యాష్‌ట్యాగ్ గురించి మాట్లాడుతూ.. ' నేను ప్రతిసారీ తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జరిగిన దానికి నిన్న మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పాను. అతిగా ఆలోచించొద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెబుతున్నాను.. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్‌సేన్ చెప్పారు. విష్వక్‌సేన్ హీరోగా దర్శకుడు రామ్‌నారాయణ్ తెరకెక్కించిన చిత్రమే 'లైలా' ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఇటీవల నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో.. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ విశేషాలు చెబుతూ 150 మేకల్లో చివరకు 11 మిగిలాయని నటుడు పృథ్వీరాజ్ చెప్పడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ సినిమాని బాయ్‌కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలైంది. ఈ హ్యాష్‌ట్యాగ్‌తో ఇప్పటివరకూ లక్షా 50వేలకు పైగా పోస్ట్లు షేర్ అయ్యాయి.

## మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఛాన్స్ లేదు: చిరంజీవి



ఇటీవల మెగాస్టార్ చిరంజీవి తరచూ రాజకీయ వేదికలపై కనిపిస్తున్నారు. ప్రధాని మోదీతో వీడియో కాన్ఫరెన్స్‌లో తదితర విషయాల్లో చిరంజీవి చురుగ్గా ఉండడంతో మళ్లీ ఆయన రాజకీయం వైపు అడుగేస్తారేమో అనుమానం వ్యక్తమవుతున్న తరుణంలో చిరంజీవి స్పందించారు. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. అనుమానాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. జీవితాంతం కళామతల్లి సేవలోనే ఉంటానని చిరంజీవి స్పష్టం చేశారు. సినీరంగానికి సేవలు, ఇతర సేవా కార్యక్రమాల కోసమే రాజకీయ పెద్దలను కలుస్తున్నానని ఆయన చెప్పారు. అంతకు మించి ఏమీ లేదన్నారు. రాజకీయంగా తాను అనుకున్న లక్ష్యాలు, సేవలు నెరవేర్చేందుకు తమ్ముడు పవన్ కల్యాణ్ ఉన్నాడని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'బ్రహ్మ ఆనందం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. 'జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు అతి దగ్గరగా ఉంటా. 'పెద్ద పెద్ద వారిని కలుస్తున్నాడు. ఏంటీ? అటువైపు ఏమైనా వెళ్తాడా?' అని కొందరు సందేహపడుతున్నారు. అలాంటి డౌట్స్ పెట్టుకోవద్దు. కళామతల్లి సేవలోనే ఉంటాను' అని అన్నారు. బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాత మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం' . ప్రియ వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## దబిడిదిబిడి పాట కొరియోగ్రఫీపై విమర్శలు

### ఇలా వస్తాయని ఊహించలేదంటున్న ఊర్వశి రౌతేలా

'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించలేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా. కానీ, పాట విడుదలయ్యాక సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శలు చూసి షాకయ్యా. కొరియోగ్రఫీని ప్రేక్షకులు తప్పుపట్టడానికి కారణం ఏమిటో అంచనా వేయడానికి కూడా సమయం లేకపోయింది. అంతా సడెన్‌గా జరిగిపోయింది. రిహార్సల్స్ చేస్తున్నప్పుడు ఇలాంటి విమర్శలు వస్తాయని మేము అస్సలు ఊహించలేదు. రిహార్సల్స్ క్లిప్స్ విడుదల చేసినప్పుడు ఎలాంటి విమర్శలు రాలేదు' అని ఊర్వశీ రౌతేలా తెలిపారు. ఏదేమైనా సోషల్‌మీడియా వేదికగా కొంతమంది కావాలని చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని అన్నారు. వివరణాత్మక విమర్శలను తాను స్వాగతిస్తానని చెప్పారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది విడుదలైంది. ప్రజ్ఞా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ దేవోల్ కీలక పాత్రల్లో నటించారు. ఊర్వశీ రౌతేలా అతిథి పాత్ర పోషించారు. తమన్ స్వరాలు అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇది నిర్మితమైంది. సుమారు రూ.100 కోట్లకు పైగా ఇది వసూలు చేసినట్లు అంచనా.

## ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక

- అల్లు అర్జున్‌తో నా ఎనర్జీ సరిపోతుందని వ్యాఖ్య



ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. అలాంటి కథల్లోనే నటించాలనుకుంటా. నేను తెరపై కనిపించినంతసేపు ప్రేక్షకుల దృష్టి నాపై ఉండేలా చేయగలను. అదే సమయంలో ఆ సన్నివేశంలో ఎవరు నటిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోను' అని చెప్పుకొచ్చింది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. విక్కీ కౌశల్, అల్లు అర్జున్, రణ్‌బీర్ కపూర్‌లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా అనిపించిందని తెలిపింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో-స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు. కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలేవీ మాట్లాడుకోం. అంతా ప్రొఫెషనల్‌గా ఉంటాం. చివరిగా విక్కీ కౌశల్ అద్భుతమైన వ్యక్తి. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. వాళ్లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటూ తెలిపింది రష్మిక. మరోవైపు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్-మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్-శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో రష్మిక నటిస్తోంది.

## రామ్‌గోపాల్ వర్మ శారీ టీజర్ విడుదల

టాలీవుడ్ విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ లేటెస్ట్ మూవీ 'శారీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ మూవీని పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.కాగా ఈ చిత్రం పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో భాగంగా తాజాగా ఈ రోజు 'శారీ' సినిమాకు సంబంధించిన ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ ఉహించని విధంగా చాలా త్రిల్లింగ్ గా ఉంది. అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి బాగా చూపించారు.కొంత భయంగా కూడా ఉంది. ఇక దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ 'సోషల్ మీడియాలో ఎవరెవరు ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయం పెంచుకుని, వాళ్ళ బ్యాక్ గ్రౌండ్ గాని, ఫోర్ గ్రౌండ్ గాని, ఏమి తెలియకుండా నమ్మేయడంతో, ఎదురయ్యే ప్రమాదాలు, భయంకర సంఘటనలు, మనం చాలా చాలా విన్నాం! చూసాం! ఇలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ' మూవీ' చెప్పారు. ఇక నిర్మాత రవిశంకర్ వర్మ మాట్లాడుతూ 'మా 'శారీ' చిత్రంలోని టీజర్, 'ఐ వాంట్ లవ్' అండ్ 'ఎగిరే గువ్వలాగా?' అనే రెండు లిరికల్ సాంగ్స్ విడుదల చేసాము. వాటికి సోషల్ మీడియాలో విశేష స్పందన లభించింది. ఈ రోజు ట్రైలర్ మాంగో మీడియా ద్వార తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో విడుదల చేసాము.సినిమా ఈ నెల 28న అన్ని భాషల్లో థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాం తప్పక చూడండి' అంటూ తెలిపారు.



## మోడీ విమానాన్ని పేల్చేస్తామంటూ బెదిరింపులు

● ఆరా తీస్తే ఓ పిచ్చోడి పనిగా గుర్తింపు



**ముంబై,నవంబర్12(వెలుతురు):**
విదేశీ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయాణిస్తున్న విమానానికి ఉగ్ర బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. మోదీ విమానాన్ని లక్ష్యంగా చేసుకొని ఉగ్రదాడి జరగొచ్చని తమకు సమాచారం వచ్చినట్లు ముంబయి పోలీసులు వెల్లడించారు.'ఫిబ్రవరి 11న ముంబయి పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. విదేశీ పర్యటనలో ఉన్న మోదీ విమానంపై ఉగ్రవాదులు దాడి జరగొచ్చు అని అవతలి వ్యక్తి బెదిరించారు. సమాచారంలో ఉన్న తీవ్రత దృష్ట్యా మేం వెంటనే ఇతర దర్యాప్తు సంస్థలను అప్రమత్తం చేశాం. కాల్ చేసిన వ్యక్తి ఎవరనే దానిపై దర్యాప్తు చేపట్టాం' అని ముంబయి పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు అనంతరం ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా తెలుస్తోందని పోలీసులు వెల్లడించారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ సోమవారం నాలుగు రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉన్న ఆయన కృత్రిమ మేధ కార్యాచరణ సదస్సులో పాల్గొన్నారు. పారిస్ పర్యటనను ముగించుకొని నేడు అమెరికా బయల్దేరనున్నారు. రెండు రోజుల పాటు అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు. ఈసందర్భంగా అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ కానున్నారు.

## నార్సింగ్ డిఐ శ్రీనివాస్‌పై చర్యలు

● ఐజి కార్యాలయానికి అటాచ్డ్



**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
నార్సింగ్ డిఐ (డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్) శ్రీనివాస్‌ను సైబరాబాద్ సీపీ ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు. లావణ్యతో తరచూ వాట్సాప్‌లో వీడియో కాల్స్ మాట్లాడుతూ శ్రీనివాస్ పరిచయం పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరి ఆడియో కాల్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపారు. విచారణలో డిఐ శ్రీనివాస్ లావణ్యతో మాట్లాడింది నిజమే అని తేలడంతో అతనిని ఐజి ఆఫీసుకు అటాచ్ చేశారు.. లావణ్య నటుడు రాజ్ తరుణ్‌పై ఫిర్యాదు చేసినప్పటి నుంచి శ్రీనివాస్‌తో ఆమె పరిచయం పెరిగింది. తరచూ ఇద్దరూ ఫోన్లో వీడియో కాల్స్.. ఆడియో కాల్స్ మాట్లాడుతున్నారు. అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో సైబరాబాద్ సీపీ శ్రీనివాస్‌పై ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.

## ఇంత వరకు హోంగార్డులకు జీతాలు ఇవ్వకపోడం సిగ్గుచేటు

**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
చిన్నజీతాలతో జీవితాలు నెట్టుకొచ్చే వారికి 12 రోజులు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హోంగార్డులకు 12 రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హోంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## జీహెచ్‌ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది

### - కోదండరామ్



**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
జీహెచ్‌ఎంసీ కార్మికులు చేస్తున్న సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జనసమితి మద్దతు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ అనుబంధ మునిసిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో జరిగిన జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్, సత్యజిత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అదిల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి శివకుమార్, టీజేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ, జీహెచ్‌ఎంసీ కార్మిక యూనియన్ నాయకులతో కలిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్లకు చెందిన పలువురు ఉద్యోగులు, కార్మికులు సంజీవరెడ్డి సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జోనల్ ప్రెసిడెంట్ శివకుమార్, కార్యదర్శి శరణ్‌జిత్‌సింగ్, నాయకులు శివరాజ్, మహేష్, నరసింహ, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

● కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన





**కొచ్చి,నవంబర్12(వెలుతురు):**
తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాధ్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కళ్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కళ్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, టిటిడే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కళ్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కళ్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

# స్థానిక సంస్థలకు రేవంత్ కసరత్తు

● సీనియర్లకు ప్రాధాన్యం... వీహెచ్‌కు కీలక పదవి..?



**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న సీనియర్లకు గౌరవం ఇస్తూనే తగిన పదవులు కట్టబెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అందున స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సమీపిస్తున్నందున సీనియర్లతో కలిసి ప్రయాణం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకే మంత్రివర్గ విస్తరణ.. నామినేటెడ్ పోస్టుల పైన కాంగ్రెస్ అధి నాయకత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఈ నెలాఖరులో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత పైన రాహుల్ గాంధీ ఇప్పటికే సీఎం రేవంత్‌కు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వీహెచ్ కు కీలక పదవి ప్రకటనకు ముఖ్యమంత్రి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. పార్టీ సీనియర్లు ఇంకా కొందరికి ప్రాధాన్యత దక్కటం లేదు. ఈ అంశం పైన ఢిల్లీకి లేఖలు వెళ్లాయి. దీంతో, రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వాలని రేవంత్ కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వారికి పదవుల పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ కు కీలక పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. వీహెచ్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాజ్యసభ సీటు ఆశించారు. అవకాశం వస్తే ఖమ్మం నుంచి పార్లమెంట్ కు పోటీ చేయాలని భావించారు. కానీ, సామాజిక – క్షేత్ర స్థాయి పరిస్థితుల్లో ఆయనకు అవకాశం దక్కలేదు. ఇప్పుడు వీహెచ్ కు కొత్త పదవి పైన కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవి వీహెచ్ కు ఇవ్వటం పైన ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. రెండు నెలల్లో ఖాళీ కానున్న ఎమ్మెల్యే కోటా నుంచి వీహెచ్ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయనున్నారు. గతంలోనే వీహెచ్ కు బీసీ కమిషన్ ఛైర్మన్ గా నియమించాలని రేవంత్ భావించారు. అందుకు వీహెచ్ అంగీకరించలేదు. దీంతో, నిరంజన్ కు ఆ పదవి ఖాయమైంది. ఇప్పుడు అసెంబ్లీ స్పీకర్ గా ఎస్సీ వర్గానికి చెందిన ప్రసాద్ కుమార్ ఉన్నారు. మండలి ఛైర్మన్ గా వీహెచ్ కు ఇవ్వాలనేది తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పైన ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవితో పాటుగా వీహెచ్‌కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ ఛైర్మన్ గా నియమించే అంశం పైన చర్చ జరుగుతోంది. తెలంగాణలో కుల గణన తరువాత కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాల పైన కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా పార్టీకి తొలి నుంచి అంకిత భావంతో పని చేస్తున్న బీసీ నేతలకు పదవులు ఇవ్వాలని తాజాగా ఢిల్లీ లో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీహెచ్ తో పాటుగా పార్టీలో పలు కీలక పదవుల ను బీసీ నేతలకు ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. పీసీసీ చీఫ్ పదవి సైతం బీసీ వర్గానికి కేటాయించిన అధినాయకత్వం.. త్వరలోనే కీలక నిర్ణయాలు ప్రకటించేందుకు సిద్దం అవుతోంది.

# ప్రారంభమైన మినీ మేడారం



● తరలివస్తున్న వేలాదిమంది భక్తులు
● తగిన ఏర్పాటు చేసిన అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి12(వెలుతురు):**
ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క–సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంభించారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క–సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మినీ జాతర కోసం ప్రభుత్వం రూ.5.30 కోట్లు కేటాయించింది. నాలుగు రోజుల పాటు జరగనున్న జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులతో పాటు పలు శాఖల అధికారులు, వెయ్యి మందికి పైగా సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com